ప్రజాశక్తి

Vol. 4, no. 13

(Mar. 29, 1944)

బెజవాడ, 1944

Record no. 683

Prajāśakti

Vol. 4, no. 13

(Mar. 29, 1944)

Bejavāḍa, 1944

Record no. 683

Regd. No. M. 4486 0-2-0

ప్రజాశక్తి

భారత కమ్యూనిస్టుపార్టీ, ఆంధ్రకమిటీ పత్రిక

సంపుటి 4 సంచిక 13	: సంపాదకవర్గం : మద్దుకూరి చంద్రశేఖరరావు (సం) కంభంపాటి సత్యనారాయణ	★	పుచ్చలపల్లి సుందరయ్య తుమ్మల వెంకటరామయ్య చలసాని వాసుదేవరావు	బుధవారం 29-3-44

పాకిస్థాన్ నినాదానికి మూలం భారతీయుల స్వాతంత్ర్య కాంక్షే

— సజ్జద్ జహీర్

నాలుగు సంవత్సరాలక్రితం, అనగా 1940 మార్చి 26 వ తేదీని, లాహోరులో జరిగిన అఖిలభారత ముస్లింలీగ్‌సమావేశంలో పాకిస్థాన్ తీర్మానం ఆమోదించబడింది. ఖిలాఫత్ ఉద్యమం తరువాత మొట్టమొదటిసారి మన ముస్లిం సోదరులు స్పష్టంగాను, బహిరంగంగాను, తమస్వాతంత్ర్య హక్కును ప్రకటించారు. తమ కిష్టమైన జీవిత పంధాను నిర్ణయించుకుంటామని నిష్కర్షగా తెలియ జేశారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదంతో సంబంధాన్ని పూర్తిగా తెంచుకుంటామని దిక్కులు పిక్కటిల్లేటట్లు చాటారు.

కాని, పాకిస్థాన్ నినాదం అభివృద్ధి నిరోధకులైన ముస్లిం నాయకులు పన్నిన పన్నాగం అనీ; యీ బెదరింపుతోటామ కొన్ని హక్కులు సంపాదించుకోడానికి ప్రయత్నిస్తున్నారనీ, సాధారణ కాంగ్రెసు దేశభక్తుల అభిప్రాయం. మరికొందరు, యిదిసామ్రాజ్యవాదుల యెత్తుగడ అని భావిస్తున్నారు. మనదేశాన్ని ఛిన్నాభిన్నంచేసి, తమ అధికారాన్ని సుస్థిరంచేసుకోడానికి వారుపాకిస్థాన్ నినాదాన్ని లేవదీశారని సాధారణ కాంగ్రెసు వాదుల అభిప్రాయం. ఇట్టి దృక్పధం కలిగిన కాంగ్రెసు వాదులు, పాకిస్థాన్ నినాదాన్ని గురించి ఆలోచించడానికి కూడా యిష్టం చూపెట్టడం లేదంటే, ఆశ్చర్యంలేదు. "సంపూర్ణ స్వాతంత్ర్యం" అనేపేరువింటే, తమహృదయాలలో ఎంత సంతోషం, ఆవేశం, కలుగుతుందో, అలాగే "పాకిస్థాన్" అనేపేరువినగానే ముస్లిం ప్రజలలో అంత సంతోషం, ఆవేశం, కలుగుతుందనే విషయాన్ని కాంగ్రెసు దేశభక్తులు గుర్తించడం లేదు.

సామ్రాజ్య వ్యతిరేక వాంఛ

ఇట్టి దృక్పధం సరియైనదిబానో, కాదో పరిశీలిద్దాం.

లాహోర్ తీర్మానంయేమి చెబుతోందో మొదట చూదాం. "దేశంలో ఏర్పడబోయే రాజ్యాంగ నిర్మాణం యీ క్రింది ప్రధాన సూత్రాల కను గుణ్యంగా ఉండాలి. భూగోళ శాస్త్రాన్నిబట్టి ముస్లిం ప్రజలు అధిక సంఖ్యాకులుగా ఉన్న ప్రాంతాలను - ఉదా: పశ్చిమోత్తర ప్రాంతం, తూర్పుప్రాంతం-సంపూర్ణ స్వాతంత్ర్యంగల ప్రాంతాలుగా ప్రకటించాలి. పరిపాలన విషయంలో అక్కడి ప్రజలకే సర్వాధికారం ఉండాలి. ఈ సిద్ధాంతానికను గుణ్యంగా, యిప్పుడున్న రాష్ట్రాలను తిరిగి విభజించవలసి యుంటుంది"

ఈ తీర్మానాన్ని స్పష్టీకరిస్తూ, జిన్నా ఇలా అన్నాడు: "పశ్చిమోత్తర సరిహద్దులోను, తూర్పు సరిహద్దులోను, సంపూర్ణ స్వాతంత్ర్యం గలిగిన ప్రభుత్వాలను మేము స్థాపించ దలచుకున్నాం. ఆ ప్రభుత్వాలకు దేశరక్షణపైన, విదేశ వ్యవహారాలపైన, రాకపోక మార్గాలపైన, ఎగుమతి - దిగుమతి పన్నులపైన, నాణెముల చలామణి పైన, పూర్తియైన హక్కు ఉంటుంది." (మద్రాసు, ఏప్రిల్ 1941)

ఈ కోర్కె సామ్రాజ్య వ్యతిరేకతను సూచిస్తుందా, అనుకూలతను సూచిస్తుందా? బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని నిర్మూలించడమే ముస్లింలీగ్‌యొక్క గమ్యస్థానమని స్పష్టంగా మనం తెలుసుకోవచ్చు. ఈ విషయంలో కాంగ్రెసు లక్ష్యానికీ, లీగ్ లక్ష్యానికీ, భేదం అణుమాత్రమైనాలేదు. ఇంతేకాదు. పాకిస్తాన్ కోర్కెలో నిర్వచింపబడిన సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని బ్రిటిషు సామ్రాజ్యవాదం నుండి లాక్కోవలసిందేనను విషయం ఇటీవల ముస్లింలీగ్ నాయకులు చేసిన ప్రకటనల వల్ల స్పష్టమౌతుంది. ఢిల్లీలోను, కరాచీలోను, జరిగిన ముస్లింలీగ్ సమావేశాలలో లీగ్ నాయకులిచ్చిన ఉపన్యాసాలవల్లకూడా యీ విషయం స్పష్టమౌతుంది. భారతదేశానికంతకూ సంపూర్ణ స్వాతంత్ర్యం లేనిదే, తమకు ప్రత్యేక పరిపాలనాహక్కు ఉండదని వారు స్పష్టంగా తెలియజేశారు. 1940 మేలోనే జిన్నా యిలా అన్నాడు:

"భారతదేశానికిసంపూర్ణస్వాతంత్ర్యం లభించినప్పుడే మన ఆదర్శాలు ఈడేరుతాయి. లీగ్ తీర్మానమందలి సిద్ధాంతాన్ని అంగీకరించడం వల్లనే, భారతదేశ స్వాతంత్ర్యం త్వరగా లభిస్తుంది. మరేయితర పద్ధతివల్ల యింత త్వరగా లభించదు."

ముస్లిం ప్రజలు బలపరుస్తున్నారు

మరోవిషయం ఏమంటే, పాకిస్థాన్ ముస్లింప్రజల నిజమైన కోర్కె కానేకాదని కొందరు కాంగ్రెసువాదులంటారు. సరిహద్దు రాష్ట్రాన్ని వారు ఉదాహరణగా తీసుకొస్తారు. కాంగ్రెసు పలుకుబడికిందఉన్న పఠాన్లకు పాకిస్థాన్ అక్కర్లేదని వాదిస్తారు. కాని, అసలు విషయం ఏమిటి?

సరిహద్దు కాంగ్రెసు నాయకులలో ప్రముఖులైన ఖాన్ అబ్దుల్‌గఫూర్‌ఖాన్ (సరిహద్దు గాంధి), అబ్దుల్ ఖయూం ఎం.ఎల్.ఏ., స్వయంనిర్ణయ హక్కును బలపరుస్తున్నారు. బహిరంగ ప్రకటనలలో వారిట్టి అభిప్రాయాన్ని యిచ్చారు. 1942 ఆగస్టులో జరిగిన ఏ. ఐ. సి. సి. సమావేశానికి ముందు సరిహద్దురాష్ట్రి కాంగ్రెసు కమిటీలో కూడా యిట్టి తీర్మానమే ఆమోదించబడింది. ఇంతేకాదు. సరిహద్దురాష్ట్రంలో పాకిస్థాన్ నినాదాన్ని ప్రచారం చేయడంద్వారా ముస్లింలీగ్‌కు పలుకుబడి హెచ్చింది.

ఇక ఇతర రాష్ట్రాలకు వద్దాం. ముస్లిం ప్రజలు మెజారిటీగాఉన్న రాష్ట్రాలలోను, మైనారిటీగాఉన్న రాష్ట్రాలలోను, కూడా అత్యధిక సంఖ్యాకులైన ముస్లింలు ముస్లింలీగ్‌ను బలపరుస్తున్నారనే విషయం నిర్వివాదాంశం. యదార్థపరిస్థితులు తెలియనివారుతప్ప మిగతా వారందరూ యీ విషయాన్ని అంగీకరించక తప్పదు. కాంగ్రెసు పలుకుబడికింద ఉన్న వారికి "స్వరాజ్యం" అంటే ఎంత వుత్సాహం వస్తుందో, అలాగే ముస్లిం ప్రజలకు "పాకిస్థాన్" అంటే అంత ఉత్సాహం వస్తుంది.

పాకిస్థాన్ అంటే దేశవిభజన కాదు

ముస్లిం ప్రజల న్యాయమైన కోర్కెపట్ల చాలామంది కాంగ్రెసువాదులు తమ అంగీకారాన్ని తెలియజేసినప్పటికీ, దానివల్ల దేశం విభజించబడుతుందని భయపడుతున్నారు. పాకిస్తాన్‌హక్కును అంగీకరించడంవల్ల దేశంఅంతా ముక్కచెక్కలై, బలహీనమవుతుందని వారి అనుమానం. సామ్రాజ్యవాదం బలపడిపోతుందని వారిఆదుర్దా. అయితే దేశంయొక్క ఐక్యతను, బలాన్ని కాపాడుటకు వారు సూచించేమార్గం ఏమిటి?

ముస్లింలు అత్యధిక సంఖ్యాకులుగాఉన్న ప్రదేశాలలో తమ భవిష్యత్తును తాము నిర్ణయించుకుంటామని కోరుతూంటే, ఆకోర్కెను మనం యెలా కాదనగలం? మన దేశానికి సంపూర్ణస్వాతంత్ర్యం లభించాక పఠాన్లను, బెలూచి ప్రజలను, సింధుప్రజలను, పంజాబీ ముస్లింలను, బలవంతంగా, వారి వారి కోర్కెలకు విరుద్ధంగా, మనతోనే ఉండాలని నిర్బంధించడం ఎక్కడిన్యాయం?

దేశానికి స్వాతంత్ర్యం లభించాక, 40కోట్ల మంది ప్రజలచేఎన్నుకోబడినప్రజాప్రతినిధి పరిషత్తు సమావేశమై, ఎలాంటిరాజ్యాంగనిర్మాణం ఉంటే మంచిదో ఆలోచిస్తుంది. అప్పుడు పంజాబ్, సింధు, సరిహద్దు, బెలూచిస్థాన్ ప్రాంతాలలోనివశించే ప్రజలందరూ భారతదేశ సమాఖ్యలోనేఉండితీరాలనినిర్బంధించగలదా? ఎప్పటికీ అదిసంభవంకాదు. అలాంటి నిర్ణయమే జరిగితే, స్వాతంత్ర్యం ఒక్కనిమిషంకూడా నిలవదు. ఐక్యత అంతా తృటికాలంలో మంటగలుస్తుంది. అట్టి ప్రయత్నంవల్ల యిప్పుడు మనంచూచే అనర్థాన్నీ (మిగతా 12వ పేజీ)

"స్వయం నిర్ణయ హక్కును మేం బలపరుస్తాం"

కాంగ్రెసు పార్టీ నాయకుని అభిప్రాయం

"భారత దేశానికి స్వాతంత్ర్యం లభించినప్పుడే పాకిస్థాన్ కూడా సిద్ధిస్తుంది"

అనేవిషయాన్ని గురించి యీ మధ్య ఢిల్లీలో ఒక చర్చ జరిగింది. అఖిలభారత ముస్లింలీగ్ వర్కింగ్ కమిటీ సభ్యుడైన హుస్సేన్ ఇమామ్ యీ తీర్మానాన్ని బలపరుస్తూ, ఐక్యత వల్లనే హిందువులకుగాని, ముస్లిములకుగాని, స్వాతంత్ర్యం వస్తుందని తెలియ జేశాడు. పాకిస్థాన్, లేక స్వయం నిర్ణయహక్కు అంటే అర్థం ముస్లిం జాతులు విడిపోవాలా? కలిసి యుండాలా? అనే విషయాన్ని నిర్ణయించేది జిన్నాగాని, ముస్లింలీగ్‌గాని, కాదన్నాడు. ప్రజలే యీసమస్యను నిర్ణయించుకుంటారన్నాడు.

కాంగ్రెసు అసెంబ్లీపార్టీ నాయకుడైన అబ్దుల్ ఖయాం పై తీర్మానాన్ని వ్యతిరేకించడానికి నిలబడి, యిలాచెప్పాడు: "చాలాకాలం క్రిందటే కాంగ్రెసు స్వయం నిర్ణయహక్కును అంగీకరించింది. కాంగ్రెసు తరపున నేనీ విషయాన్ని ఘంటాపధంగా తెలియ జేస్తున్నాను. ఇండియాలో ఏభాగమైనా విడిపోవాలనుకుంటే, మేం నిర్బంధించి యుంచము.

"10 కోట్లమంది ముస్లిం ప్రజల స్వాతంత్ర్యం హిందువులచే నాశనం చేయబడజాలదు. అలాంటి అభిప్రాయం హాస్యాస్పదమైనట్టిది. ఇండియా అంతా ఏకఖండంగానే ఉండాలని వేవెల్ ప్రభువు ప్రచారం చేస్తూన్న నినాదాన్ని అభివృద్ధి నిరోధకులైన హిందువులు మాత్రమే బలపరుస్తున్నారు. కాంగ్రెసు బలపరచదు."

ఈ మధ్యసోవియట్ ప్రభుత్వం ప్రతిరిపబ్లిక్కుకు విదేశ వ్యవహారాలలోను, సైనిక నిర్మాణం విషయంలోను యిచ్చిన సంపూర్ణస్వాతంత్ర్యాన్ని అబ్దుల్‌ఖయాం ప్రశంసిస్తూ యిలాఅన్నాడు: "ధనిక వర్గం పరిపాలించే రష్యాబలహీనమై నాశనమయింది, కాని, ప్రజలు అధికారంలో ఉన్న రష్యా బలీయమై, ప్రపంచం ఎన్నడూ ఎరుగనంతటి నాజీమిలిటరీ యంత్రాన్ని తుత్తునియలుచేస్తోంది."

బుధవారం ప్రజాశక్తి 29-3-44

మద్రాసు బడ్జటు

1944–45 సంవత్సరంలో మద్రాసుప్రభుత్వానికి రానున్నఆదాయం, కాబోయే ఖర్చు, ఎంతో తెలియజేస్తూ మొన్న 20 వ తేదీని బడ్జటు అంచనా ప్రకటించబడింది. దాని ప్రకారం 30 కోట్ల 20 లక్షల రూపాయలు ఆదాయం, 23 కోట్ల 76 లక్షలు ఖర్చు, చూపబడింది. మిగతా 6 కోట్ల 44 లక్షలలో 5¾ కోట్లు యుద్ధానంతరం డెవలప్‌మెంటు స్కీములకు రివెన్యూ రిజర్వు ఫండులోరిజర్వు చేయబడింది.

అధిక ధరల అలవెన్సు విషయంలో ప్రభుత్వంయిచ్చే స్కేలు ప్రకారమే స్థానిక సంస్థలుకూడా తమ పనివారికి యిచ్చితీరాలనీ, సొమ్ముచాలని సందర్భాలలో ప్రభుత్వం గ్రాంటు యిస్తుందనీ, యిందుకై 5 లక్షల 79 వేల రూపాయలు ప్రత్యేకించబడ్డాయనీ, ప్రభుత్వ ప్రకటన తెలియజేస్తోంది. ఇప్పటికైనా మద్రాసు ప్రభుత్వం మ్యునిసిపల్ కార్మికుల ఆందోళనను గుర్తించి, తమ కనీస ధర్మాన్ని నెరవేర్చపూనుకోవడం సంతోషించవలసిన విషయం.

అధికాహారోత్పత్తికై గత సంవత్సరం చాలా ఇరిగేషన్ వర్కుస్ ప్రారంభించుటకు శాంక్షన్ చేయబడింది. అగ్రికల్చరల్ డిపార్టుమెంటుద్వారా ప్రభుత్వమే స్వయంగా యెరువులు, విత్తనాలు, ఇనుము కొని రైతులకందజేయడానికి 1 కోటి రూపాయలు పెర్మనెంటు అడ్వాన్సుగా ఖర్చుచేయదలచుకొంది. ఈ స్కీముప్రకారం 1 కోటిరూపాయల విలువగల ఎరువులు, 48 లక్షల రూపాయల విత్తనాలు, 45 లక్షల రూపాయల ఇనుం రైతులకు కొన్నధరకంటె తక్కువ ధరకు అందజేయబడతాయి. అధిక పంటలను ప్రోత్సహించడానికి ప్రభుత్వం 1లక్ష 60 వేల రూపాయలవరకు 'కన్సెషన్'లిచ్చింది. 17 లక్షల రూపాయలవరకు రైతులకు వడ్డీలేకుండా అప్పులిచ్చింది.

కేంద్ర ప్రభుత్వం పొగాకుపై ఎక్సైజుపన్ను విధించడంవల్ల, 1939 లో మద్రాసు ప్రభుత్వం విధించిన పొగాకు అమ్మకపుపన్ను రద్దుచేయబడుతుందని ప్రకటన తెల్పుతోంది.

కాని, బడ్జటులో ప్రధాన లోపమేమంటే, 30 కోట్ల 20 లక్షల రూపాయల ఆదాయంలో షుమారు 32½ లక్షలుమాత్రమే ప్రజలకు ఉపయోగపడే కొత్త స్కీములకు ఖర్చుపెట్టబడుతుంది. ఇరిగేషన్ సమస్యల పరిశోధన, కాలేజీ విద్యార్థులకు వృత్తి విద్యలు, స్త్రీ పాఠశాలల నిర్మాణం, కోయవారి పిల్లలకు చదువు, ఎయిడెడ్ ఎలిమెంటరీ స్కూలు మేనేజర్లకు అధిక ధరల అలవెన్సు, మధుర ఆసుపత్రిలో అంటువ్యాధుల చికిత్సకు ప్రత్యేకమైన వార్డు, మేలురకపు ధాన్యం విత్తనాల పరిశోధనకు 2 పరిశోధనాలయాలు, పశువైద్యులకు జీతాల హెచ్చింపు, కో-ఆపరేటివ్ సంస్థల నిర్వహణకు ట్రైనింగు - వీటన్నిటికీ 32½ లక్షల రూపాయలా? నీటి పారుదల పథకాలకు 10 లక్షల రూపాయలు ప్రత్యేకించబడినమాట వాస్తవమే. కాని, సాధారణంగా నీటిపారుదల స్కీములు ఎంత శీఘ్రంగా అమలులోకొస్తాయో అందరికీ తెలిసిన విషయమే. ఈ సొమ్ముకూడా రివెన్యూ రిజర్వుఫండులో జమ కట్టబడినట్లే మనం యెంచవచ్చు.

ఇక రాయలసీమ కరువు నివారణ విషయం చెప్పనే అక్కర్లేదు. గత సంవత్సరం కరువు క్యాంపులకు 2¼ కోట్లు ఖర్చుపెట్టిన ప్రభుత్వం 1944–45 లో 2 కోట్ల 13 లక్షలుమాత్రమే ఖర్చుపెట్టదలచుకుంది. ఇందుకు కారణం చెబుతూ ఈయేడు వర్షాలు బాగాకురుస్తాయని అంచనావేసింది. రాయలసీమ ప్రజలవిషయంలో మద్రాసు ప్రభుత్వం మొదటినుంచీ సవతితల్లి ప్రేమనే ప్రదర్శిస్తోంది. ఏటేటా కరువు నివారణ క్యాంపులు తెరిచి లక్షలాది సొమ్ము వాటిపై ఖర్చుపెట్టడంకంటె మైనర్ ఇరిగేషన్ పనులను ప్రారంభిస్తే యిటు కూలీలకు కూలి దొరుకుతుంది; అటు రైతులకు నీటి పారుదల వసతులేర్పడుతాయి. శాశ్వత కరువునివారణకు అవకాశం యేర్పడుతుంది. గత సంవత్సరం వచ్చిన కరువుచూచి దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులు గారు, అనేక రైతుసంఘాలు, యిట్టి సూచనలే యిచ్చినప్పటికీ, ప్రభుత్వం పెడచెవిని పెడుతోంది. యుద్ధానంతరంమాత్రమే అట్టి నిర్మాణం సాధ్యమవుతుందను దృక్పథం తీసుకొన్నది. యూరపులో యుద్ధం త్వరలోనే ముగియవచ్చు. కాని ఆసియాలో జపానును పూర్తిగా ఓడించడానికి దీర్ఘకాలం పట్టుతుంది. అట్టి సందర్భంలో యుద్ధం పూర్తి అయేవరకు ఇరిగేషన్ ప్రాజెక్టులను నిలిపియుంచాలనడం అర్థంలేదు. యుద్ధానంతరం ఏమేమోచేస్తామని 5¾ కోట్ల రూపాయలు రివెన్యూ రిజర్వుఫండుగా నిలవజేయడంకంటె, యిప్పుడే ప్రజోపయోగకరమైన కార్యాలకు ఖర్చుపెట్టడం సర్వజనాంగీకారం. యుద్ధ సమయంలో ప్రాజెక్టుల నిర్మాణం యెలా సాధ్యంకాదో ప్రభుత్వం ఒక్క కారణంకూడా చూపలేదు. ఇందుకై ఎంత ఎక్కువ ధనం పెట్టుబడి పెట్టితే, ప్రభుత్వాదాయంకూడా అంత పెరుగుతుంది. కాబట్టి మద్రాసుప్రభుత్వం ప్రజాభిప్రాయాన్ని గుర్తించి, తమ నిర్ణయాన్ని యిప్పుడైనా మార్చుకోవలసిందని కోరుతున్నాం.

కేంద్రంలోను, రాష్ట్రాలలోను, ప్రజా ప్రతినిధులతోగూడిన జాతీయ ప్రభుత్వాలుంటే, సామ్రాజ్యవాదం యీవిధంగా ప్రజాభిప్రాయాన్ని త్రోసిపుచ్చజాలదు. ప్రజాప్రతినిధుల మంత్రివర్గంవుంటే రాయలసీమలో కనీసం మైనరు ప్రాజెక్టుల నిర్మాణమైనా జరుగకుండా ఉండేదా? కాబట్టి దేశాన్ని కరువుకాటకాలనుండి రక్షించాలంటే ఎడ్వైజర్ల పరిపాలన అంతమొందాలి. వివిధ పార్టీలమధ్య ఐక్యత యేర్పడినప్పుడే యిది సాధ్యమవుతుంది. ఇన్నాళ్లూ మన దేశ సరిహద్దులకు జపాన్‌దాడి వ్యాపించలేదు. ఇప్పుడు వ్యాపించింది. మణిపూర్ ప్రజలు జపాన్ రాక్షసుల హత్యాకాండను రుచి చూస్తున్నారు. కాబట్టి మనదేశాన్ని మనం రక్షించుకోవాలన్నా, కరువుబాధనుండి ప్రజల్ని కాపాడాలన్నా, జాతీయప్రభుత్వం అవసరం. కాంగ్రెసు దేశభక్తులు, ముస్లింలీగ్ సోదరులు యీవిషయాన్ని గుర్తించి, జాతీయైక్యతకు పునాదిని నిర్మించవలసియుంది. స్పర్ధలకు, అనుమానాలకు, యిది సమయంకాదు. కక్షలు, ద్వేషాలు మాయంకావాలి. ప్రపంచ ప్రజల సహకారంతో మనం తప్పకుండా స్వాతంత్ర్యాన్ని సంపాదించుకొనగలం. మన శక్తిలో మనకు విశ్వాసం ఉండాలి.

బాల బాలికలకు

సంవత్సరాది పండుగ వచ్చింది; వెళ్ళింది. దీనికే ఉగాది పండుగ అని కూడా అంటారు. ఈ ఉగాదికి మీకు ప్రత్యేకంగా కార్యక్రమంగాని, సందేశంగాని ఇవ్వలేకపోయాను. కారణం మీరు ఊహించుకొనే వుంటారనుకుంటాను. ఏమిటది? రైతు మహాసభ.

ఈ సంవత్సరం రైతు మహాసభయే ఓ పెద్ద పండుగ. ఇలాంటి పండుగ మన ఆంధ్రదేశంలో యెన్నడూ జరగలేదు. ఆ విషయం సభకువచ్చిన మీలో చాలామందికి తెలిసేవుంటుంది అలాంటి సభకు మీ తల్లిదండ్రులూ, అక్కయ్యలూ, చెల్లాయిలూ, అన్నలూ, తమ్ముళ్ళూ వేలకొలదిగా వచ్చారు. వాళ్ళందరికీ వంట చేయడం, మంచినీళ్ళందించడం, సభలలో కూర్చోపెట్టడం—ఇలాంటి పనులెన్నో ఉన్నాయి. ఈ పనులు చేయడానికి నేనూ, నాలాంటి "దొడ్డమ్మ"లూ అహోరాత్రాలు కష్టపడ్డారు. అందుచేతనే రైతుసభ పండుగలో పడిపోయి, ఉగాదికి మీకు ప్రత్యేకంగా కార్యక్రమం ఇవ్వలేకపోయాను. కాని ప్రతి పండుగకూ మీరెలా ఆటపాటలతో గడిపారో, ఆవిధంగానే ఈ పండుగకూ గడిపారనుకొంటాను.

రైతు మహాసభకు మీ గ్రామాలలో బాలసంఘాలు ఇంతో అంతో తోడ్పడి వుంటాయి. ఆ కృషినంతా వివరించుతూ మన పత్రికకు పంపండి. అలా మీరు పంపిన రిపోర్టులనుబట్టి, మహాసభను విజయం గావించుటలో మీ వంతుయేమిటో అర్థం అవుతుంది.

మహాసభను గురించి ఎన్నో ఎన్నో మంచికబుర్లు మీరు వినేవుంటారు కాని నేను మీకొక విషయం చెప్పబోతున్నాను.

వలంటీర్ల పందిరికి ప్రక్కగా ఒక నీళ్ళ టాంకు యేర్పరిచారు. పందిరికీ, టాంకుకూ మధ్యను తోవవుంది. ఆ త్రోవను యెవరినీ పోనీయవద్దనీ, మరొక త్రోవను పంపించాలని, ఒక వలంటీరును కాపలాపెట్టారు. ఆ వలంటీరు మీ బాల సంఘ సభ్యుడే. ఒకరోజున ఆ త్రోవవెంట ఒక చిన్న కారు వస్తోంది. మనవాడు ఆ త్రోవను వెళ్ళరాదంటూ ఎర్రజండా ఊపాడు రైల్వే గార్డులాగ. కాని డ్రైవరు లెక్కచేయలేదు. కుర్రవాడేదో అంటున్నాడులే అనుకొని నవ్వుతూ నెమ్మదిగా కారును రానిస్తున్నాడు. కాని మన వాలంటీరు అడ్డంగా నిలబడ్డాడు. అంతేగాదు, ఇంజన్‌ముందు వుండే కమ్మీలను పట్టుకొని అడ్డంపడ్డాడు. డ్రైవరు హఠాత్తుగా బ్రేకువేసుకొని, కారువెనక్కి త్రిప్పుకొని పోయాడు. ఒక పనినియిస్తే, ఆ పనిని మన బాలసంఘ వలంటీరులా ఖచ్చితంగా చేయాలి. మీ అందరికీ అతడెంతో ఆదర్శంగా పనిచేశాడుకదూ!

— "దొడ్డమ్మ"

★ మన రాజకీయాలు

'ఈదగాను మేమిక సాగనివ్వము'

నవాబ్ జాదా లియాఖత్ ఆలీఖాన్ హెచ్చరిక

చాలాకాలంనుంచి బ్రిటిషు సామ్రాజ్యవాదులు జోహుకుమ్‌లతో బొమ్మలాట లాడించుతున్నారు. కేంద్ర ఎక్జిక్యూటివ్ కౌన్సిలును 'డూడూ బసవన్నల' లతో నింపారు. ఇండియాప్రభుత్వంలో అధికసంఖ్యాకులు భారతీయులే అని ప్రపంచమంతటా డబ్బావాయించుకొంటున్నారు. ముఖ్యమైన రాజకీయపార్టీలగు లీగు-కాంగ్రెసుల మధ్య ఐకమత్యం లేకపోవటచే ఇండియాప్రభుత్వమే భారతప్రజలకు ప్రాతినిధ్యం వహించుతూందని శుద్ధఅబద్ధాన్ని ప్రచారం సాగించగలుగుతున్నారుకూడ.

దగా బయటపడింది

ఢిల్లీ అసెంబ్లీలోని కాంగ్రెసు-లీగ్ పార్టీలు బడ్జెటు సమావేశంలో కలసి పనిచేశాయి. కాంగ్రెసుపార్టీ ఉపాధ్యక్షుడైన అబ్దుల్ ఖయాం ప్రభుత్వంపై అభిశంసన తీర్మానం తెచ్చాడు. ముస్లింలీగ్, నేషనలిస్టుపార్టీలు బలపరచాయి. 48—50 ఓట్లతో ప్రభుత్వం ఓడిపోయింది. ప్రజాప్రతినిధులు ఐక్యతతో కృషిచేసి జయించారు. సామ్రాజ్యవాదులు చేస్తున్న దగాను ప్రపంచాన్నంతటికీ బట్టబయలుచేయగలిగారు.

కోతతీర్మానాన్ని బలపరుస్తూ ముస్లింలీగ్ తరఫున లియాఖత్ ఆలీఖాన్ యిలాచెప్పాడు: "ప్రతిరోజూ పార్లమెంటులో బ్రిటిషుప్రభుత్వం ఇండియా ఎక్జిక్యూటివ్ కౌన్సిలులో భారతీయులే అధికసంఖ్యాకులనీ, అందుచే ఇండియా ప్రభుత్వ నిర్ణయాలు వారే చేస్తున్నారని చాటుతోంది. వారు నిజంచెప్పదలిస్తే ఎక్జిక్యూటివ్ కౌన్సిలులోని భారతీయులకు దేశంలో ఎట్టి పలుకుబడి లేదని అంగీకరించవలసి వస్తుంది. ఇండియాప్రభుత్వం భారతీయులచే నడుపబడుతూందని చెప్పే యీ మోసం గత మూడు ఏండ్లుగా సాగించబడుతోంది. ఈదగాను మేమిక సాగనివ్వం."

వరుసగా ప్రభుత్వ పరాజయాలు

ఇదేవిధంగా బడ్జెటు చర్చలలో కాంగ్రెసు-లీగు పార్టీలు కలసి పనిచేసి ప్రభుత్వాన్ని ఎదుర్కొన్నాయి. అందుచే గతవారంలో ప్రజాప్రతినిధులు ప్రభుత్వాన్ని నాలుగుసార్లు ఓడించారు. ఈ విధంగా ఇండియా ప్రభుత్వంలో వున్నవారు భారతప్రజలకు ప్రతినిధులుకారనీ, వారికి దేశంలో ఎట్టిపలుకుబడీ లేదని ప్రపంచానికంతకూ స్పష్టంగా వెల్లడి అయింది.

అసెంబ్లీలో వెల్లడి అయిన ఈ కాంగ్రెసు-లీగు ఐకమత్యానికి, ప్రజాప్రతినిధుల విజయాలకు కారణం ఏమిటి?

వైస్రాయి వేవెల్ అసెంబ్లీ ఉపన్యాసంలో భారతదేశం ఏక భూఖండంగా వుందనీ, చీల్చకూడదనీ చెప్పాడు. ఇవి హిందూమహాసభలోని అభివృద్ధినిరోధక శక్తులకు పేరాశలు పురికొల్పింది. కాని కాంగ్రెసు దేశభక్తులు వైస్రాయి ఉపన్యాసంలో యిలా రెచ్చగొట్టడంలోని అర్థంగ్రహించారు. ఒకవైపు హిందూ మహాసభను, మరొకవైపు ముస్లింలకు ఆశ గొల్పి హిందూ-ముస్లిం ప్రజలమధ్య ద్వేషం పురిగొల్పి నెత్తిపై కూర్చుందామని సామ్రాజ్యవాదులు ప్రయత్నించుతున్నారని దేశభక్తులు గ్రహించుతున్నారు. కాంగ్రెసు దేశభక్తులు, లీగు దేశభక్తులు ఐకమత్యంతో కలసి పనిచేయవలసిన అవుసరాన్ని క్రమంగా గుర్తించుతున్నారు. దీనినే కేంద్రశాసనసభలో ప్రభుత్వ పరాజయాలు సూచించుతున్నాయి.

జిన్నాగారి ఉపన్యాసం

ఆలీఘర్ ముస్లిం విద్యార్థులముందు లీగ్ అధ్యక్షుడు జిన్నాయిచ్చిన ఉపన్యాసం యిదే విషయాన్ని స్పష్టంగా తెలియజేస్తుంది. దేశరక్షణ, ఆర్థిక సౌష్టవం అనేపేరుతో భారతదేశం ఏకఖండంగా వుండాలని వాదించుతూ ముస్లిం ప్రజల కోర్కెలను వైస్రాయి నిర్లక్ష్యం చేసినందుకు జిన్నా ఖండించాడు. ఈ సాకుతో బ్రిటిషు సామ్రాజ్యవాదులు భారతదేశంపై తమ సంకెళ్ళను స్థిరంగా వుంచాలని చూస్తున్నారని ఆక్షేపించాడు. ఇంకా యిలా చెప్పాడు:—

"క్రమంగా యీ మెత్తనిమాటల్లోని అంతరార్థాన్ని హిందూనాయకులు, హిందూ పత్రికలు గ్రహించుతున్నాయి.... అభివృద్ధికరమైన మార్పు వస్తోంది. ఇంకాకొంచం ముందంజవేస్తే మాకంటే హిందువులకే పాకిస్థాన్ ఎక్కువ లాభకరమని గ్రహించ గలుగుతారు."

"అందుచే మనమందరం మిత్రులవలె ఒకరికొకరు అండగావుందాం. హిందువులు దక్షిణాన్నుంచి, పడమ నుంచి దేశాన్ని రక్షించాలి. ముస్లిములం పశ్చిమోత్తర సరిహద్దును, తూర్పు సరిహద్దును రక్షించుతాము. మనమందరం ఐకమత్యంతోకలసి నిలబడదాము. 'భారతదేశం భారతీయులదే; మా దేశంలోనికి రావద్దు' అని ప్రపంచానికి ఎలుగెత్తి చాటుదాము," అని జిన్నా మార్చి 10తేదీ ఆలీఘర్ ఉపన్యాసంలో ఉత్తేజకరంగా ఉపన్యసించాడు.

అపచారం

పైన ఉదహరించిన జిన్నామాటలు ఒక విషయాన్ని స్పష్టపరుస్తున్నాయి. ముస్లిం జాతులకు స్వయంనిర్ణయహక్కు, భారతదేశానికి స్వాతంత్ర్యం ఒకదానికొకటి సన్నిహితమైనవి. ఒకదానికొకటి దోహదమిస్తాయి. ఏవిధంగాచూచినా పరస్పర విరుద్ధమైనవికావు.

కాని కొందరు కాంగ్రెసువాదులు, జాతీయ పత్రికలు యీ సత్యాన్ని గుర్తించడంలేదు. తప్పుత్రోవనుపడి ముస్లింజాతులకు స్వయంనిర్ణయహక్కు యివ్వడమంటే, దేశాన్ని చీల్చివేయడమేనని, భారతస్వాతంత్ర్యానికి విరుద్ధమైనదని, అపార్థం చెబుతున్నారు. ఆ విధంగా వారు జాతీయోద్యమానికి హిందూ-ముస్లింప్రజల ఐకమత్యానికే అపచారం చేస్తున్నారు.

శుభసూచనలు

కాని వాస్తవం ఏమిటి? మార్చి 15 వ తేదీన సంయుక్తరాష్ట్రాల కాంగ్రెసు ప్రముఖులు అలహాబాదులో సమావేశమై కాంగ్రెసు దృక్పథాన్ని స్పష్టంగా తెలిపారు. దీనికి విజయలక్ష్మిపండిట్, సంపూర్ణానంద్ (మాజీ మంత్రి), శ్రీప్రకాశ, ఫిరోజ్‌గాంధీ, ఇందిరా గాంధీ, డాక్టర్ జవహర్‌లాల్ వగైరా హాజరయ్యారు. ఈ సమావేశం లీగ్‌నాయకులకు-కాంగ్రెసుకు మధ్య అనుమానాలు హెచ్చుతున్నందుకు విషాదం వెల్లడించింది. ఇంకా యిలా ప్రకటించింది: "1942 ఏప్రిల్ 2 వ తేదీన ఢిల్లీలో కాంగ్రెసు వర్కింగ్‌కమిటీ చేసిన తీర్మానాన్ని చూడవలసిందని లీగ్ నాయకులను కోరుతున్నాము. ఆ తీర్మానంలో స్వయంనిర్ణయహక్కు స్పష్టంగా గుర్తించబడింది. భారతదేశ యూనియన్‌లో తప్పక కలసివుండాలని ఏప్రాంతంలోని ప్రజలు కూడ నిర్బంధించబడరని తేటతెల్లం చేయబడింది."

యు. పి. కాంగ్రెసునాయకులు చేసిన పై ప్రకటనను ఆంధ్రకాంగ్రెసువాదులు, జాతీయ పత్రికలు గమనించాలని కోరుతాము. ముస్లింజాతుల స్వయంనిర్ణయ హక్కును వ్యతిరేకించుతూ హిందూమహాసభవారి తప్పుత్రోవను పడవద్దని విన్నవించుతాము. కాంగ్రెసు సోదరులకు జ్ఞాపకం చేయడానికి కాంగ్రెసు వర్కింగ్‌కమిటీ చేసిన ఢిల్లీ తీర్మానం యొక్క సారాంశాన్ని మరల యిచట ఉల్లేఖించుతున్నాము.

కాంగ్రెసు తీర్మానాలు

క్రిప్సు రాయబారాల అనంతరం కాంగ్రెసు వర్కింగ్‌కమిటీ ఢిల్లీలో ఒక తీర్మానాన్ని చేసింది. ఏ రాష్ట్రంకూడ స్వతంత్ర భారత ఫెడరేషన్‌లో చేరితీరాలని నిర్బంధించబడదని ఈతీర్మానం స్పష్టపరచి స్వతంత్రభారత దేశంలో వివిధజాతుల ప్రజలకు విడిపోయే హక్కుతోసహా స్వయంనిర్ణయాధికారం వుంటుందని తెలియచేయడానికి ఢిల్లీ తీర్మానం ఒకడుగు ముందుకు వేసింది.

తరువాత అలహాబాద్‌లో జగత్ నారాయణలాల్ తీర్మానం వచ్చినమాట నిజమే. కాని అది ఢిల్లీ తీర్మానాన్ని రద్దుచేయదని కాంగ్రెసు అధ్యక్షుడు అబుల్‌కలాం అజాద్ తరువాత స్పష్టపరచాడు.

1942 ఆగస్టు 8 న బొంబాయిలో అఖిల భారత కాంగ్రెసుకమిటీ చేసిన తీర్మానంలో కూడ కాంగ్రెసు ముందుకుపోయింది. రాష్ట్రాలకు 'రెసిడ్యుయరీ అధికారాలు' వుంటాయని అంగీకరించబడింది. అనగా భారత ఫెడరేషన్‌లో కలసివుండాలా, విడిపోవాలా అని నిర్ణయించుకునే అధికారం రాష్ట్రాలకే వుంటుందిగాని కేంద్రానికి వుండదని స్పష్టపరచబడింది.

ఆవిధంగా ఢిల్లీ - బొంబాయి తీర్మానాలు కాంగ్రెసు దృక్పథంలో ఒక స్పష్టమైన మార్పును సూచించాయి. ఢిల్లీ తీర్మానం స్వతంత్ర భారతఫెడరేషన్‌లో చేరితీరాలని ఏరాష్ట్రానికి నిర్బంధం వుండదని హామీ యిచ్చింది. బొంబాయి తీర్మానంలో ఫెడరేషన్‌లో చేరాలా లేదా అనే నిర్ణయాధికారం రాష్ట్రాలకే వుంటుందని గుర్తించబడింది.

పై కాంగ్రెసు తీర్మానాలను మరువక ఆచరణలో పెట్టగోరే ఏ కాంగ్రెసుదేశభక్తుడు 'అఖండ హిందూస్థాన్ నినాదాన్ని' బలపరచజాలడు. ముస్లింజాతుల స్వయం నిర్ణయాధికారాన్ని కాంగ్రెసు వ్యతిరేకించిందని అనలేము. కాంగ్రెసు తీర్మానాలు అస్పష్టంగా వున్నమాట నిజమే. లీగు నాయకుల సందేహాలు తొలగే లాగున "విడిపోయేహక్కుతో సహా స్వయంనిర్ణయాధికారం ముస్లింజాతుల జన్మహక్కు" అని విశదంగా ప్రకటించని మాట నిజమే.

కాని బొంబాయి సమావేశంలో కాంగ్రెసు అధ్యక్షుడు అబుల్‌కలాం అజాద్ లీగ్ నాయకులతో కాంగ్రెసు రాయబారాలు జరుపబోతూందని స్పష్టపరచాడు. గాంధీజీగూడ సంసిద్ధతను తెలిపాడు. నాయకుల సమావేశం జరిగితే సందేహాలు తొలగిపోయి సంపూర్ణ జాతీయైక్యత ఏర్పడటానికి అవకాశముండేది.

సామ్రాజ్యవాదుల ఆటంకాలు

ఇంతలో సామ్రాజ్యవాదులు దెబ్బకొట్టి కాంగ్రెసునాయకులను జైళ్ళకు పంపారు. తరువాత దేశంలో అనేక విషాదసంఘటనలు జరిగాయి. కాంగ్రెసునాయకులు జైళ్ళలోనే వుండిపోయారు. అందుచే కాంగ్రెసు-లీగ్ నాయకులు కలసి, చర్చించి, సందేహాలు తొలగించుకోడానికి అవకాశం దొరకలేదు.

పైవిషయాలను కాంగ్రెసుదేశభక్తులు, లీగు దేశభక్తులు గమనించి ఇపుడున్న పరస్పర అనుమానాలు తొలగించుకోడానికి ప్రయత్నించాలి. సంయుక్త రాష్ట్రాల కాంగ్రెసువాదుల సమావేశం చేసిన ప్రకటన ఇందుకు శుభసూచన వంటిది. అదేవిధంగా కేంద్ర అసెంబ్లీలోని కాంగ్రెసు-లీగ్ పార్టీలు నిరంకుశాధికారులకు వ్యతిరేకంగా కలసిపనిచేయడం కూడ చక్కని శుభసూచన.

దేశభక్తులు ముందంజవేయాలి

కాంగ్రెసు వర్కింగ్‌కమిటీ సభ్యులైన సరోజినీదేవి, భూలాభాయిదేశాయిగార్లు ఢిల్లీలో శాసనసభ్యుల సమావేశం జరుపుతున్నారని వార్తలు వచ్చాయి. సరోజినీదేవి, జిన్నాతో కలసి మాట్లాడినట్లు కూడా వార్తలువచ్చాయి. ఈ సంభాషణల ఫలితం ఏమయినా జపాన్ దుండగీడులు మాతృదేశంపై దండెత్తుచున్న యీ క్లిష్టసమయంలో, ఆకలిమంటలు దేశమంతటా వ్యాపించివున్న యీ సమయంలో, దేశభక్తులందరికి ఒక బాధ్యతవుంది. దేశాన్ని శత్రువునుండి రక్షించడానికి, ప్రజలను కరువునుండి రక్షించడానికి, లీగ్-కాంగ్రెసు-కమ్యూనిస్టు వగైరా దేశభక్తులందరూ కలసి పని చేయాలి.

కాంగ్రెసు దేశభక్తులు ముందంజవేసి ముస్లింజాతుల స్వయంనిర్ణయ హక్కును గుర్తించుతూ స్పష్టమైన ప్రకటన చేయాలి. ముస్లిం దేశభక్తులు కాంగ్రెసునాయకుల విడుదలకొరకు కృషి చేయాలి.

— మద్దుకూరి చంద్రశేఖరరావు

★ యుద్ధసమీక్ష

● రుమేనియా సరిహద్దులో యుద్ధం
● బాల్కన్ రాజ్యాలలో నాజీసేనలు
● ఆసియా రంగంలో కర్తవ్యం

తాపీ మోహన్‌రావ్

ఆరకాన్ రంగంలో మిత్రసేనల్ని చుట్టుముట్టి హతమార్చడానికి జపానువారు ప్రయత్నించారు. ఈ ఎత్తును మిత్రసేనలు భగ్నం చేశాయన్నవార్త కొద్దివారాలక్రితం విన్నాము. ఆరంగంలోనే బుథిడాంగ్ అనే జపానుదుర్గాన్ని, రాజబిల్ అనే ముఖ్యరోడ్డు కూడలి స్థానాన్ని ఈ సేనలు కొద్దిరోజులక్రితం వశపర్చుకున్నాయి. ఆఫ్రికా సేనలు, బ్రిటిషు సేనలు సముద్రంమీదుగా వచ్చి ఆరకాన్ సముద్రతీరంలో దిగి, ఆరు జపాను దుర్గాలను ఆక్రమించుకున్నాయని ఈమధ్యనే వార్తవచ్చింది. ఉత్తరబర్మాలో బ్రిటిషు, చైనా దళాలు కలిసి విజృంభించి హుకువాన్గ్ లోయను శత్రుశేషంలేకుండా తుడిచివేశాయి. ఇండియానుంచి బర్మాగుండాచైనాకుపోయే రోడ్డు ఈ ప్రాంతానికిసమీపంలో ఉంది. ఈ విజయాలనాధారంగాతీసుకొని మిత్రసేనాధిపతులు ఒకరినొకరువీపు తట్టుకున్నారు. అంతా సవ్యంగా సాగిపోతూన్నట్లు ప్రకటనలు చేశారు.

కాని, వీరు ఒక ముఖ్యవిషయం కప్పిపుచ్చారు. ఎంతో బలపర్చుకున్నామనుకొంటున్న తమ సైనికశ్రేణుల వెనుక భారతదేశమంతా అశాంతితో రగిలిపోతూంది. ఈ స్థితి శత్రువుకెంతో అనుకూలం. మిత్రమండలి శ్రేణులు ఎంత బలవత్తరమైనవైనప్పటికీ, ఈ పరిస్థితుల్లో గట్టి ప్రమాదాలకు అవకాశం ఉంది.

జపాను ఎత్తు

ఈ విషయమే గతవారం ఉత్తర బర్మా రంగంలో వెల్లడయింది. మిత్రసేనల వెనుక ప్రదేశంలోని పరిస్థితిని గుర్తించి జపాను సేనలు చింద్విను నది మీదుగా పెద్దఎత్తున విజృంభించాయి. విజృంభించి మన దేశ సరిహద్దునుదాటి వచ్చి, అస్సాంలోని మణిపూర్ సంస్థానం ప్రవేశించాయి. ఈ సంస్థానంలో ఇంఫాల్ అనే నగరంఉంది. ఇది ఉత్తర బర్మాలోని మిత్రసేనలకు ప్రధాన సప్లయి కేంద్రం. జపానువారు దీనిమీదికి ఉత్తర, దక్షిణ, ఆగ్నేయ దిక్కులనుంచి ఎగబడుతున్నారు. ఈ మూడు దిక్కులకు ఈ నగరం నుంచి ముఖ్యమైన రోడ్లు పోతున్నాయి. వీటిని తెగనరికి ఇంఫాల్‌ని పట్టుకొని, ఉత్తర బర్మాలోని మిత్రసేనలకు వెనుక అండలేకుండా చేయడం జపానువారి ఎత్తుగడ. బర్మాలో పోరాడుతూన్న మిత్రమండలి సేనలకిది ప్రమాదకర పరిస్థితి. ఇంఫాల్ రక్షణకు మిత్రసేనలు తీవ్రంగా యుద్ధం చేస్తున్నాయి.

తక్షణ కర్తవ్యం

వెంటనే చేయవలసిన పనేమిటి? జపాన్ విజృంభణను అరికట్టి, వెనక్కి తరిమికొట్టడంమాత్రమేకాదు. ఏ పరిస్థితులయితే జపాన్ సేనలతెంపరితనానికి అవకాశంకలిగించాయో, ఆ ప్రమాదకర పరిస్థితుల్ని తక్షణం తొలగించాలి. జాతీయనాయకులను విడుదలచేసి, వారి సహకారంతో యావత్ భారతదేశ బలసంపదనంతటినీ సమీకరించి, మిత్రసేనలకు అండగా నిలపాలి. బర్మా ప్రజల సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని ప్రకటించి, భారతదేశపు సహకారంతో బర్మా విముక్తికి పెద్ద ఎత్తున దండయాత్ర ప్రారంభించాలి. ఆవిధంగా బర్మా ప్రజల సహకారంకూడా లభిస్తుంది. ఈ పంథా అనుసరించనంతకాలం ఆసియా రంగానికి యుద్ధంనుండి విముక్తి ఉండదు.

ఇటలీ ఉదంతం

ప్రజల సహకారంలేని యుద్ధం ఎలా సాగుతుందో చెప్పటానికి బర్మాతోపాటు ఇటలీకూడా ఒక నిదర్శనం. ఇటలీలో మిత్రసేనలు అంజియోరంగం ప్రవేశించి, కాసినోనగరాన్ని చేరి, ఇప్పటికి కొన్ని మాసాలయింది. "ఎక్కడున్నావే గొంగళీ అంటే వేసినకాడే" అన్నట్టుంది అక్కడి బ్రిటిషు, అమెరికన్ల సంగతి. ఎందువల్ల ఈ స్థితి?

ముసోలినీ ప్రభుత్వం పడిపోయిన దగ్గర్నుంచి బ్రిటిషు, అమెరికన్ ప్రభుత్వాలు ఇటలీని ఓడగొట్టిన దేశంకింద లెక్కకట్టి వ్యవహరిస్తున్నాయి. ఇటలీయొక్క రాజ్యాంగ స్వాతంత్ర్యాన్ని గుర్తించలేదు. తమ సామ్రాజ్యవాదపు ఎత్తుగడల కోసం, తమ మిలిటరీ ప్రతినిధులతో ఏర్పరచిన 'అమ్గాట్' (మిత్రరాజ్యాల మిలిటరీ) ప్రభుత్వాలతోనే అంతా చక్కబెట్టుకోవాలని చూస్తున్నారు. ఇటలీ ప్రభుత్వాన్ని ప్రజాస్వామిక ప్రభుత్వంగా మార్చాలని మాస్కో చర్చలలో తీసుకొన్న నిర్ణయాలను అమలు జరపడంలేదు. పైగా "ఇటలీలో ఇప్పుడు చెలరేగుతూన్న ప్రజా ఉద్యమాలను వేటినీ నమ్మలేము - రోమ్ చేరేవరకూ బడోలియో ప్రభుత్వం ఇలాగే ఉంటుంది - ఆ తరువాత చూచుకోవచ్చు" నని చర్చిల్ ఇటాలియన్ ప్రజా ఉద్యమాలకొకమొట్టు పెట్టబోయాడు. ఈ మాటలు ఇటలీప్రజల్లో తీవ్రమయిన అలజడిని రెచ్చగొట్టాయి. సమ్మెలు, నిరసన సభలు జరిగాయి. మిత్రమండలి అంటే ఇటలీ అంతటా ప్రజల్లో మొదట ఉండిన ఉత్సాహం అడుగంటసాగింది. దానితో బ్రిటిషు, అమెరికన్ పురోగమనం కుంటుబడింది.

సోవియట్ వైఖరి

బ్రిటిష్, అమెరికన్ ప్రభుత్వాలను సోవియట్ మొదటినుంచీ హెచ్చరిస్తూవచ్చింది. 'అమ్గాట్' విధానాన్ని ఖండించింది. ఇటలీని పూర్తిగా ఇటలీ ప్రజలకు వప్పగించాలంది. వాళ్ళరాజ్యాంగస్వాతంత్ర్యాన్నిగుర్తించాలంది. కాని బ్రిటిష్, అమెరికన్ సామ్రాజ్యవాదులీ సలహాను పెడచెవిని పెట్టారు. ఇటలీ పరిస్థితుల్ని ఊబిలో విడిచారు.

ఈ ఊబిలోంచి బయటపడేమార్గం సోవియట్ ఇప్పుడు కార్యరూపంలో చూపింది. తననొక స్వతంత్రప్రభుత్వంగా గుర్తించాలని బడోలియో ప్రభుత్వం సోవియట్, బ్రిటన్ అమెరికా ప్రభుత్వాలను కోరింది. బ్రిటన్, అమెరికాలు నిరాకరించాయి. సోవియట్ ప్రభుత్వం గుర్తించింది తన రాయబారిని గూడా నియమించింది. దీని అర్థమేమిటి?

బడోలియో ప్రభుత్వాన్ని గుర్తించడం అంటే ఇటలీయొక్క రాజ్యాంగ స్వాతంత్ర్యాన్ని గుర్తించడమన్నమాట. అంతేగాని బడోలియో, ఇప్పటి మంత్రులూ, శాశ్వతంగా ఉండాలని కానేకాదు. ఇలా గుర్తించడం ఇటలీ ప్రజల్లో అమితోత్సాహాన్ని కలిగించింది. ఆక్రమిత ఇటలీలో మిలాన్‌లోని రహస్య ప్రజా ఉద్యమం సోవియట్ చర్యను అభినందించింది. అణగారిపోతూన్న ఇటలీ ప్రజల ఉత్సాహాన్ని సోవియట్ ఈవిధంగా తిరిగిరగుల్గొల్పింది. ఇటలీప్రజల ఉత్సాహాన్ని బలపరచడమంటే, ఇప్పటి ఇటలీ ప్రభుత్వాన్ని పూర్తి ప్రజాస్వామిక ప్రభుత్వంగా మార్చగల శక్తి ప్రజాఉద్యమాలకు కలిగించడ మన్నమాట. ఈ విధంగా ఇటలీయుద్ధం త్వరలో జయప్రదంగా ముగియగల అవకాశాన్ని కలిగించింది సోవియట్ యూనియన్. యూరప్‌ప్రజల స్వాతంత్ర్యోద్యమానికి మరికొంత చేయూతనిచ్చింది.

రెడార్మీ విజయయాత్ర

అటు రెడార్మీ ఈ రెండువారాల్లో అద్భుతమైన విజయాలు సాధించింది. బుగ్‌నదిని దాటింది. డ్నీస్టర్‌నదిని గడచి వచ్చింది. ఇప్పుడు రుమేనియా సరిహద్దయిన ప్రుత్‌నది మీద యుద్ధంచేస్తూంది. ఉక్రేన్‌లో మిగిలియున్న జర్మన్ సేనల్ని సోవియట్ సేనలు ముక్కచెక్కలుచేసిహతమార్చుతున్నాయి.

మార్షల్ కోనీవ్ సేనలు ఉమాన్‌నుంచి పడమరగా విజృంభించి ఒడెస్సా - ల్వావ్ రైలు మార్గంలోని ముఖ్యకేంద్రమైన జ్మెరింకాను పట్టుకున్నాయి. దీనితో ఒడెస్సా రంగంలోని జర్మన్ సేనలకు ఉత్తరానున్న సేనలతో సంబంధం తెగింది. సోవియట్ సేనల్వింకా ముందుకుసాగి మోగిలెవ్ పోడోవ్స్కి అనేచోట డ్నీస్టర్‌నదిని దాటాయి. మోగిలెవ్ పొడోవ్స్కి రుమేనియాలోని జాసినగరంనుంచి వినిట్సాకు పోయేరైలు మార్గంమీదనుంది. బెస్సరేబియా ప్రవేశించిన సేనలు ఇంకాముందుకుపోయి బాల్టిఅనేరైల్వే జంక్షన్ పట్టుకున్నాయి. ఒడెస్సానుంచి జాసికిపోయే రైలు మార్గంలో ఇదికీలక స్థానం. దీనినిపట్టుకోవడంతో ఒడెస్సారంగంలోని జర్మన్ సేనలకు మరిరైలుమార్గం లేదన్నమాట. ఇదేసమయంలో ఉమాన్‌రంగంలో మరికొన్ని సోవియట్ దళాలు దక్షిణంగా ఒడెస్సా మీదికి బయలుదేరాయి.

ఇటు ఇలా ఉండగా టార్నపోల్-ప్రాస్కురావ్‌రంగంలో మార్షల్ జుకావ్ సేనలు కొత్త దాడులు ప్రారంభించాయి. ప్రాస్కురోవ్‌ను స్వాధీనంచేసుకున్నాయి. టార్నపోల్‌వీధుల్లో యుద్ధంజరుగుతూంది. ఉమాన్ రంగంలోని యుద్ధం ఫలితంగా సోవియట్ అడకత్తెరలో చిక్కిన వినిట్సానగరం అంతకు ముందే రెడార్మీ వశమయింది.

టార్నపోల్‌రంగంలోని కొన్ని సోవియట్ సేనలు దక్షిణంగా సెర్నౌటి (బుకోవినారాజధాని)మీదికి బయలుదేరాయి. ఈ నగరాన్ని సమీపించాయి. ఈదండయాత్రలో ఈ సేనలు 50 మైళ్ల పొడవున ప్రుత్‌నదిని చేరాయి. మరికొన్ని వాయువ్యదిక్కుగా ల్వావ్ అనే ముఖ్యరైల్వే కేంద్రంపైకి సాగిపోతున్నాయి.

ఇటు ఇలాఉండగా తూర్పున నల్లసముద్రతీరంమీద నికోలీవ్-ఖెర్సన్ రంగంలో సోవియట్ సేనలు విజృంభించి ఖెర్సన్‌నగరాన్ని పట్టుకున్నాయి. నికోలీవ్‌ను అన్నివైపులా చుట్టుముట్టి-నగరానికి రెండుమైళ్ళదూరంలోకి వచ్చాయి. ఈ యుద్ధంలో నికొలీవ్‌కి ఖెర్సన్‌కీ మధ్య 6వ జర్మన్‌సేన రెడార్మీచే చుట్టుముట్టబడి పూర్తిగ హతమారిపోయింది.

ఈయుద్ధాల్లో జర్మన్ సేనలకు అపారనష్టం కలుగుతూంది. మార్షల్ కోనీవ్ జరిపిన దాడిలో ఒక్క 15 రోజుల్లో లక్షమంది జర్మన్లు చచ్చారు. మరో లక్షమంది గాయపడ్డారు. సుమారు 30 వేలమంది ఖైదీలయారు. వేయి జర్మన్ టాంకులు నాశనమయాయి.

హంగరీ, రుమేనియాల గతి

ఈ విజయాల ఫలితంగా ఉక్రేన్, మాల్దేవియాలు జర్మన్ చెరనుండి విముక్తి కావడమే కాకుండా, బాల్కన్ దేశాల్లో జర్మన్ స్థానాలకు ముప్పువాటిల్లుతూంది. ఒకవైపు రెడార్మీప్రమాదం, మరోవైపు పొంగుకొస్తున్న ప్రజల తిరుగుబాటు-హిట్లరూ, బాల్కన్లలోని వానితొత్తులూ కార్చిచ్చులో చిక్కుకున్నారు. ఈ రెండు ప్రమాదాలను ఎదుర్కోడానికి హిట్లరు హంగరీ, రుమేనియా, బల్గేరియాలను జర్మన్ సేనలతో నింపేశాడు. అక్కడ ప్రజాఉద్యమాల నణచడం ప్రారంభించాడు. కాని నాజీల అవసాన దశను బాల్కన్ ప్రజలు పసిపట్టారు. స్వాతంత్ర్య ఉద్యమాలను హెచ్చుస్థాయికి తీసుకొని పోతున్నారు. మార్షల్ టిటో నాయకత్వాన యుగోస్లావియా యోధులు ఈ ఉద్యమాలకు చేయూతనిస్తున్నారు. ఎంతోకాలం నాజీలిక్కడ నిలువలేరు.

27—3—1944



పొంగుకొస్తున్న రెడార్మీనిచూచి, రుమేనియా, బల్గేరియా ప్రభుత్వాలు హడలిపోతున్నాయి.

భూమినిబట్టీ, నీటివసతినిబట్టీ, విత్తనం వేయాలి

గత సంవత్సరం మన దేశంలో 19 కోట్ల 60 లక్షల యకరముల భూమి సాగు చేయబడింది. అన్నిరకాల ధాన్యాలూ కలిసి 5 కోట్ల 35 లక్షల టన్నుల ధాన్యం పండింది. 35 లక్షల టన్నుల ధాన్యం విత్తనాలకు కావలసివుంటుందనీ, 5 కోట్ల టన్నుల ధాన్యం ప్రజలతిండికిసరిపోతుందనీ, ప్రభుత్వంప్రకటించింది. అలాగే 7కోట్ల 40లక్షల ఎకరాల పల్లం భూమిలో 3 కోట్ల 60 లక్షల టన్నుల వరి ధాన్యం పండిందనీ, మెరకపంటలలో కూడా అభివృద్ధి కన్పిస్తోందనీ, య 53,92,000 లు పత్తిపండించే పొలంలో యీ సంవత్సరం ఆహారపంటలు వేయించబడ్డాయనీ ప్రభుత్వం తన సంతృప్తిని ప్రకటించింది.

కాని గత సంవత్సరం జరిగిందేమిటి? తిండి లేక ఒక్క బెంగాల్‌లోనే 50 లక్షల మంది ప్రజలుమరణించారు. ఒరిస్సా, కేరళ, రాయలసీమ మొదలగుచోట్ల ప్రజలు కరువు బాధలతో క్రుంగిపోయారు. దీనికంతకూ కారణం దొంగమార్కెట్లూ, ప్రభుత్వ అసమర్థతా, సక్రమమైన కంట్రోలూ, రేషనింగు లేక పోవడమూ. అయినప్పటికీ; ధాన్యపు కొరతకారణంకూడావుంది. శాంతిసమయంలో కూడా మనం ఇతర దేశాలనుండి 30 లక్షల టన్నులధాన్యం తెప్పించుకుంటేనేగాని సరిపోయేదిగాదు. అందుచేత ఆహారపంటలను అభివృద్ధిచేసే ప్లానులేకుండా ఆహారసమస్యాపరిష్కారం అసాధ్యమవుతుంది. అధిక పంటలకార్యక్రమానికి ప్రభుత్వం సరిగా తోడ్పడడంలేదు. అయినప్పటికీ రైతులే చొరవతో ముందడుగువేసి అధికపంటలను పండించి ప్రజలనూ, దేశాన్నీ రక్షించి తమ దేశభక్తిపూరిత కర్తవ్యాన్ని నెరవేర్చాలి.

జీవనదులకు ఆనకట్టలుకట్టి, సోవియట్ రష్యాలోలాగా యంత్రాలతో వ్యవసాయం ప్రారంభిస్తే మనకు కావలసిన దానికంటే ఎంతో యెక్కువ ధాన్యాన్ని పండించవచ్చు. కాని దానికి ప్రభుత్వపు తోడ్పాటుకావాలి. సామ్రాజ్యవాద ప్రభుత్వం ఆపనిచేయదు. మనం వూరుకుంటే దేశం నాశనమవుతుంది. అందుచేత వ్యవసాయపద్ధతులలో ఇపుడున్న లోట్లను తొలగించుకొని అధికపంటలను పండించడానికి, ఎరువులూ, విత్తనాలూ, తెగుళ్ళను పోగొట్టేమందులూ, ఏయేభూములలో ఎలా వేయాలో, ఏపద్ధతులవలంబించాలో తెలుసుకోవడం ముఖ్యావసరం.

వరి విత్తనాలు

భూమినిబట్టి విత్తనంవేస్తేనే ఏ విత్తనమైనా బాగా పండుతుంది. అందుచేత రెండు పంటలు పండేచోట్ల ఏ విత్తనాలువేయాలో, తక్కువకాలం నీరు వచ్చే భూములకూ, ఎక్కువకాలం నీరువచ్చే భూములకూ, నీరు చాలని చెరువుక్రింద పల్లాలలోనూ, చవిటి భూములలోనూ, ముంపు ప్రదేశాలలోనూ, ఎలాంటి విత్తనాలు ఉపయోగించాలో తెలుసుకోవాలి. అందుకుగాను ఏ యే జిల్లాలలో ఏయే రకం విత్తనాలు ఎక్కువ పంట నిస్తాయో చూదాం.

విశాఖజిల్లా:

అక్కుళ్లు, ఆల్వారుసన్నాలు, ఈశెసన్నాలు, కనకసరులు, కొండసంపంగి, చీపురుసన్నాలు, జల్తారుసన్నాలు, జీలకర్రసన్నం, తెల్లసత్తికాలు, నవకోటిసన్నాలు, పచ్చప్రయాగ, పాలకన్నెరాలు, బంగారు కార్తికలు, బలరామభోగాలు, ముత్యసరులు, రాజసరులు, వంగవిరిసన్నాలు, సత్తికాలు, శీతభోగాలు, సువర్ణాలు మొ॥

గోదావరిడెల్టా:

అక్కుళ్లు, కాశిపిచోడీ, కృష్ణకాటుకలు, జడఅక్కుళ్లు, పాలఅక్కుళ్లు, పునాస కొణామణి, పునాసబసంగి, పెద్దఅక్కుళ్ళు, పెద్దబసంగి, పొట్టిబసంగి, బసంగి, బంగారుతీగలు, రసంగి, ముతకఆట్రగడా, పొట్టిఆట్రగడా, గరికసన్నం, దాళవసన్నం, పునాసఅక్కుళ్ళు మొదలగునవి.

కృష్ణాడెల్టా:

ఆట్రగడా, కుసుమ, పాలఆట్రగడా, ముతకఆట్రగడా, వంకిసన్నాలు, నెంబరు సన్నాలు, సి. కుసుమ, జి. యి. బి. నెం 62 రు. (కిచ్చిడిసాంబా) పాలఅక్కుళ్ళు, కొణామణి మొ॥

నెల్లూరు:

ఈశ్వరకోరా, కేసరి, పీషాణం, మనిపీషాణం, మొలకొలుకులు, సన్నవరి, జి.యి.బి. నెం. 24 రు. ఆట్రగడ, పొట్టినల్లవరి. మొ॥

చిత్తూరు:

చింతపువ్వడ్లు, చిన్నసంబా, వాడసంబా, ఎర్రసన్న, తెల్లసన్న, జీలకర్రసంబా, తెల్లకారు, పిచ్చవడ్లు, పెద్దపణకత్తై, బైరివడ్లు, మణకత్తై, మోదుగపువ్వసన్నాలు మొ॥

రాయలసీమలో:

ఎర్రబక్కాలు, కాకిరెక్కలు, కేసరి, చెన్నంగి, ఢిల్లీభోగాలు, మహారాజభోగాలు, పాదుషాభోగాలు, బుడమవడ్లు, ముండ్లవరి, వంకెలు, వాసనవడ్లు, వెల్లడపువడ్లు, సంబావులు, సన్నవడ్లు, మొ॥

పైన సూచింపబడిన విధంగా ఆయా జిల్లాలలో పైరులు పెట్టబడి బాగా ఫలిస్తున్నాయి. ఇది సగటు అంచనా. ఒకజిల్లాలోనే అనేక రకాల భూములుంటాయి. భూములయొక్క సారం అనేక విధాలుగా వుంటుంది. అంతేగాకుండా ముంపుభూములకు, చవిటిభూములకు, నీటియెద్దటిభూములకు వేర్వేరు విత్తనాలు వేయాలి. అలావేయకుండా అన్నింటికీ ఒకేరకం విత్తనంవేస్తే పంట దెబ్బతింటుంది. ఏ విత్తనమయినా గుడ్డిగా వేయకూడదు. ఒకచోట బాగా పండిన విత్తనం మరొకచోట దెబ్బతింటుంది. భూసారమేకాకుండా ఆయా జిల్లాలలోని వాతావరణంకూడా చూడాలి. అన్ని సందర్భాలూ ఆలోచించివేస్తేనే ఏ విత్తనమయినా బాగా ఫలిస్తుంది.

రెండుపంటల భూములకు

డెల్టాభూములలో సారవ, దాళవ, రెండు పంటలుపండేచోట్ల మార్టేరు నెం. 9 రు (గరికసన్నం) బాగాపండుతుంది. యిది 3 నెలలపంట. రెండుపంటలకూ వేయవచ్చు. కాసిపిచోడికూడా రెండుపంటలకూ వేయవచ్చు. కాని పంట నిలకడగా వుండదు. సారవపంటకు మార్టేరు నెం. 3 రు (పొట్టిబసంగి) చాలమంచిది. ఇది దీపావళీకే కోతకువస్తుంది. ఎంతముందు ఊడిస్తే అంతమంచిది. య 1 కి బ 30 ల వరకూ పండుతుంది. దీనితరువాత పెద్ద బసంగికూడా బాగానే పండుతుంది. యిది పొట్టిబసంగికంటె 15 రోజులు ఆలస్యంగా వస్తుంది. పైన చెప్పిన విత్తనాలు వేయడంవల్ల మొదటి పంటలు 3 మాసములలోనే కోతకువస్తాయి. అందువల్ల భూమి బాగా ఆరి రెండవపంట కూడా బాగా పండుతుంది. భూమి ఎంతబాగా ఆరితే పంటకు అంతమంచిది. తరువాత మార్టేరు నెం. 15 రు (దాళవసన్నం) ఇది కూడా 3 నెలల పంటే, దాళవపంటకు బాగా వుపయోగపడుతుంది. షార్టుక్రాప్ (నవంబరు 10 వరకు నీళ్లు వచ్చే) భూములకు మార్టేరు నెం. 1 రు (నెంబరు అక్కుళ్లు) వేయడం చాలమంచిది. ఈపైరు ఒకేరోజున ఈనుతుంది. అంతేగాక మామూలు అక్కుళ్లకంటే య 1 కి. బ 2 లు. ధాన్యం ఎక్కువగా పండుతుంది. దీని తరువాత మార్టేరు నెం. 11 రు (నెంబరు కొణామణి) మంచిది. పై రెండువిత్తనాలూ కృష్ణా, గోదావరి జిల్లాలలోమాత్రం బాగా పండుతున్నాయి. రాష్ట్రమంతటా ప్రతిప్రాంతంలోనూ బాగాపండేది జి. యి. బి. నెం. 24 రు (కిచ్చిడి సాంబారు.) సగటున య 1 కి బ 20 లు పండుతుంది. కాని వరిగడ్డి బాగాకాదు. అందుచేత గడ్డికూడా ఎక్కువగా కావాలంటే జి. యి. బి. నెం 62 రు వేయాలి.

చవిటి ముంపు భూములలో

చవిటి భూములలోనూ, బలం తక్కువగా వున్న భూములలోనూ, నెంబరుసన్నంబాగా పండుతుంది. (ఆట్రగడ నెల్లూరులో) దీనిని కృష్ణాజిల్లాలో ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. గోదావరి డెల్టాకు సంబంధించిన సముద్రపు వర్రలలో వర్రఅక్కుళ్లు వేయడం మంచిది. ఇది పునాసపంట. బాగా ఫలిస్తుంది. అలాగే కృష్ణాడెల్టాకు సంబంధించిన సముద్రపు వర్రలలో వర్ర ఆట్రగడా వేయడంమంచిది. మంచి పంటనిస్తుంది.

అసలు ఏపైరూ పండని చవిటి భూములను, జీలగవగైరా పచ్చి ఆకుఎరువులతో బలపర్చి, బాగాదమ్ముజేసి, యస్. ఆర్. నెం. 26 రు. "బి" విత్తనాలు వేస్తే తప్పకుండా పైరునిలచి పంటపండుతుంది. య1కి బ. 15 ల వరకూ పండవచ్చు.

ముంపుభూములలోనూ, ఎదిగిపడిపోయి గవుసువేసే భూములలోనూ, మార్టేరు నెం. 16 రు (దాళవ కుసుమ) వేయడంచాల మంచిది. ఇది డిసెంబరునెల 10 వ తేదీకి కోతకువస్తుంది. య 1కి బ 20 లు పండుతుంది. దీనిని పశ్చిమగోదావరిజిల్లాలో ఉపయోగిస్తున్నారు. ఇంకా ఎక్కువనీరుండి జనవరి వరకూ నీళ్లు తగ్గనిచోట్ల "కళింగపూతల" వేయాలి. ఇదికొల్లేటి ముంపులకు బాగా వుపయోగపడుతుంది. అంతకంటె నీరుఎక్కువై నిలువెత్తునీరువచ్చేచోట్ల, బెంగాల్ విత్తనాలు (కొత్తగాకనిపెట్టబడినాయి) తెప్పించివేయాలి. ఆపైరుతామర ఆకులవలె ఎప్పటికప్పుడు నీటిపైకి పెరుగుతుంది. కోతలు దోనెలమీదగాని పడవలమీదగాని కోసుకోవాలి. ఒకమాటుబాగా నీరువచ్చి ఏవారం రోజులకో తగ్గిపోయే భూములకు పనికిరాదు. పైరుపడిపోయి పాడవుతుంది.

చెరువులక్రింది పల్లాలలో, నీరు 6 మాసముల కాలానికి పుష్కలంగా సప్లయి అయేచోట్ల ఆట్రగడమున్నూ, ఆఖరువరకూ నీరుండక ఒకటి లేక రెండు తడులు నీళ్లు తక్కువయ్యేచోట్ల నెంబరు అక్కుళ్లున్నూ వేసుకోవాలి. చాల చెరువులక్రింద ఒకటి లేక రెండు తడులనీరు తక్కువై పంటలు పోతున్నాయి కాబట్టి, ఆ చెరువులక్రింద అక్కుళ్లు వేయడం చాల అవసరం. వర్షాలు లేక ప్రారంభంలో నీన్నురాని చెరువులక్రింద భూములను బాగాదున్ని, మార్టేరు నెం 4 రు (పెద్ద బసంగి)ను, గొర్రునువేయాలి. అది నల్లవరి మోస్తరుగా, మెరకపైరుగా పెరుగుతుంది. బాగా పండుతుంది. మధ్యలో వర్షములు కురిసి నీరువస్తే, నీళ్లు పెట్టిమామూలు పల్లంభూములలోవలె పైరును పెంచవచ్చును. ఈపద్ధతి కృష్ణాజిల్లాలో కొన్నిచోట్ల వాడుకలోకి తేబడింది. ఈ పైరును పట్టి మెరక భూములలోకూడా జిలమవరి మోస్తరుగా గొర్రును ఎదబెట్టి పండించవచ్చును.

యితర విత్తనాలు

జొన్నలలో గుంటూరు నెం 103 రు. విత్తనం బాగా పండుతుంది. ఇది కృష్ణా, గుంటూరు జిల్లాలకు బాగా పనికి వస్తుంది. రాయలసీమలాంటి వర్షాలు తక్కువగా వుండే ప్రదేశాలలో షోలాపూరు విత్తనాలువేయాలి. వర్షం తక్కువయినా పంట పండుతుంది. తమిద (రాగి లేక చోడి) విత్తనాలలో ఇ. సి. నెం. 593 రు చాలమంచిది. ఇది పునాస, పంట, పైరు; అనే మూడుపంటలకూ పనికివస్తుంది. దీని తరువాత విజయనగరం నెం 33 రు కూడా చాలమంచిది. ఈ విత్తనం విశాఖపట్నం జిల్లాలో బావుల క్రింద పంటలకు బాగా వుపయోగపడుతుంది. సజ్జ (గంటి)విత్తనాలలో పి.టి.నెం. 700రు. మామూలు విత్తనంకంటె రెట్టింపు పంట నిస్తుంది. సజ్జ వేసేవారంతా యీ విత్తనం ఉపయోగించడం మంచిది. కొర్రపంటకు నెం 6 రు విత్తనాలుమంచివి. ఇవి మామూలు కొర్రి విత్తనాలకంటె చాలాబాగా పంట నిస్తాయి.

— ముక్కామల నాగభూషణం.

అఖిలభారత రైతు మహాసభకు విరాళాలు

మొత్తం రు 74,007—3—0

15—3—44 ప్రజాశక్తిలో ప్రకటించిన మొత్తం రు. 54578 9 2

కృష్ణా జిల్లా

భట్లపెనుమర్రు	276	0	0
కంకిపాడు	4	0	0
ఆత్కూరు	16	0	0
బుద్ధవరం మహిళాసంఘం	0	6	0
ముక్కపాడు	7	0	0
కల్వపాముల	50	0	0
బొడ్డపాడు	110	0	0
చిలుకువారిగూడెం	50	0	0
లక్ష్మీనరసింహాపురం	25	0	0
బాదవ	8	0	0
కొత్తగూడెం	9	0	0
వెల్వడము	71	11	0
జగ్గయ్యపేట	8	8	0
తిరుమలగిరి	10	0	0
బెజవాడ	534	10	0
తాడిగడప	30	0	0
వీరపనేనిగూడెం	57	10	0
వుంగుటూరు	20	0	0
బుద్ధవరం	6	8	0
ముప్పాళ్ళ	5	0	0
తోటరావులపాడు	28	0	0
తుర్లపాడు	24	2	6
గోళ్ళమూడి	62	0	0
కమ్మవారిపాలెం	24	0	0
అనాసాగరము	6	0	0
గండేపల్లి	31	8	0
నేరకలపాడు	38	8	0
కంచికచర్ల	107	4	0
వణుకూరు	90	8	0
చినపులిపాక	35	0	0
గొల్లపూడి	205	0	0
బొకినాల	5	0	0
కకినాల	10	0	0
మానికొండ	10	0	0
బోళ్ళపాడు	31	0	0
ఎగినపాడు	11	10	0
నందమూరు	39	8	0
కాటూరు	203	0	0
ఇందుపల్లి	58	8	0
దావాజిగూడెం	7	0	0
అల్లాపురం	5	0	0
మర్లపాలెం	9	8	0
ముస్తాబాద	56	0	0
బాహుబలేంద్రునిగూడెం	15	0	0
చిక్కవరం	10	0	0
గొల్లనపల్లి	2	0	0
గన్నవరం	193	14	0
కేసరపల్లి	10	0	0
కోడూరు	42	0	0
కంభంపాడు	52	0	0
అట్లప్రగడ	6	0	0
ఎలుకపాడు	67	8	0
తరిగొప్పుల	42	8	0
మైలవరం	110	8	0
పెసరవిల్లి	26	0	0
కవులవరం	76	0	0
వెణుతురుమిల్లి	16	0	0
మహేశ్వరపురము	75	0	0

వలివర్తిపాడు	37	8	0
వెంట్రప్రగడ	20	0	0
శేషాద్రిపురం	20	0	0
వెన్ననపూడి	92	6	3
తుమ్మలపల్లి	30	0	0
నందివాడ	15	0	0
లింగవరం	124	0	0
కూరాడ	14	2	0
గుడ్లవల్లేరు	65	0	0
టాన్యానగర్	116	0	0
పెదపాలపర్రు	91	12	0
రాఘవపురం	10	4	0
రెడ్డిపూడి	3	0	0
కల్వపూడి	3	8	0
ముదినేపల్లి	78	4	0
చినపాలపర్రు	11	0	6
పాములపాడు	25	4	9
జొన్నపాడు	91	4	0
చీపూడి	4	0	0
మామిళ్ళపల్లి	49	8	0
అగినపఱ్ఱు	29	0	0
చోరగడి	12	2	0
కృష్ణాపురం	29	12	0
వేల్పూరు	19	0	0
హనుమంతపురం	19	0	0
పైడికొండలపాలెం	39	4	0
మేదూరు	67	0	0
వీరంకిలాకు	69	0	0
అమీనపురము	128	0	0
పెనుమత్స	8	14	0
కపిలేశ్వరపురం	202	8	0
పటమట	47	0	0
గుణదల	110	0	0
పటమటలంక	181	0	0
కుదగపల్లి	40	0	0
పొలాశెవారిపాలెం	5	0	0
రామాపురం	18	0	0
మాజెళ్ల	51	0	0
మాచినేనిపాలెం	5	0	0
వేములనడవ	5	4	0
మల్కాపురం	1	0	0
గుంట్రాయి	1	0	0
కానూరు	281	0	0
ఎనమలకుదురు	113	4	0
నడిగూడెం	42	0	0
వాకిరాల - శిరిపురం	13	0	0
బృందావనపురము	55	0	0
ఈదుప్పగల్లు	50	0	0
తిరువూరు	95	0	0
వీరులపాడు	85	14	0
కొణత్రావల్లి	20	0	0
అంపాపురం	1	0	0
తేలప్రోలు	6	12	0

ప్రొద్దుటూరు	134	0	0
కందలంపాడు	26	0	0
కుందేరు	7	4	0
నెప్పల్లి	1	5	0
శనగపాడు	8	0	0
తుమ్మలపాలెం	4	0	0
ఇబ్రహీంపట్నం	5	0	0
మూలపాడు	1	0	0
శ్రీపూడి	28	0	0
జమీదింటకుర్రు	21	0	0
కీర్తిరాయునిగూడెం	28	0	0
అన్నవరం	15	8	0
ముదినేపల్లి	3	0	0
దండిగలపూడి	2	0	0
మామిడిపాళ్ల	5	0	0
మహేశ్వరపురం	5	0	0
గుడివాడ	100	0	0
భూషణగుళ్ల	1	0	0
మందపాడు	5	0	0
బేతవోలు	19	0	0
పెదపాలపర్రు	13	12	0
గొల్వేపల్లి	32	0	0
కుమ్మమూరు	634	0	0
ఘంటసాలపాలెం	25	0	0
కైకలూరు తా॥ రైతుసంఘం	200	0	0
వత్సవాయి	5	0	0
పొనుకుమాడు	30	0	0
కోలవెన్ను	3	14	0
బత్తులవారిగూడెం	20	0	0
చినఓగిరాల	48	0	0
పెదఓగిరాల	2	0	0
గండిగుంట	34	0	0
వుయ్యూరు	5	2	0
గరికపర్రు	5	0	0
మంటాడ	15	0	0
కుంటముక్కల	15	10	0
ప్రొద్దుటూరు	74	0	0
పెనమకూరు	141	12	0
కోడూరు	154	0	0
మోటూరు	28	0	0
గురజ	34	0	0
నరసన్నపాలెం	148	0	0
మొవ్వ	5	0	0
పైడూరుపాడు	114	0	0
రాయనపాడు	212	0	0
కప్పలదొడ్డి	36	0	0
పామఱ్ఱు	10	0	0
చిన్నాపురం	62	0	0
కల్వగుంట	47	0	0
ముచ్చెర్ల	32	0	0
చేవెంద్ర	10	0	0
చేవెంద్రపాలెం	19	0	0
తప్పిపూడి	13	0	0
పోలవరం	19	0	0

మల్లవోలు	165	0	0
చిలకలపూడి	28	0	0
బందరుటౌన్	208	0	0
లక్ష్మీనారాయణపురం	11	0	0
అముదాలపల్లి	7	0	0
సాతులూరు	8	0	0
జయపురం	1	8	0
కంకటావ	18	0	0
కొప్పెర్ల	3	0	0
చల్లపల్లి	213	0	0
అయినపూరు	12	9	0
వుప్పులూరు	72	4	0
జిల్లారైతుసంఘం	100	0	0
ఆకుపాముల	1	0	0
సావరగూడెం	1	0	0
జక్కలనెక్కలం	1	8	0
గూడవల్లి	9	0	0
రామవరప్పాడు	6	0	0
గొల్లమందల	114	0	0
యలకుర్రు	62	12	0
కొతిమెర్ల	50	0	0
నిమ్మకూరు	23	0	0
కనుమూరు	14	0	0
ఎనికేపాడు	5	0	0
లింగాలపాడు	2	0	0
బెల్లంకొండవారిపాలెం	7	0	0
చెర్వుకొమ్ముపాలెం	4	8	0
శ్రీనివాసపురం	2	0	0
జిల్లా మహిళాసంఘం	2	0	0
యాకమూరు	12	0	0
పనుమర్రు	35	0	0
వెల్దిపాడు	160	0	0
విస్సన్నపేట	387	0	0
నందిగం	187	8	0
బుద్ధవరం	26	0	0
పెంగొలను	35	0	0
మద్రాసు	1	8	0
మద్దూరు	5	0	0
తిప్పనగుంట	55	0	0
పోతార్లంక	1	0	0
చింతలపాడు	49	8	0
విపరతపాడు	5	0	0
పోపూరు	1	0	0
వక్కలగడ్డ	15	0	0
చవటపల్లి	100	0	0
పేరకలపాడు	17	0	0
జమ్మవరం	25	8	0
మోగలూరు	4	0	0
శేరీదింటకుర్రు	25	0	0
లంకపల్లి	3	0	0
పెదపులిపాక	3	0	0
హంస్పేనునగరం	60	8	0
కంచెల	3	8	0
గొల్లనపల్లి	1	0	0
కొణతమాత్మకూరు	11	0	0
వేల్పూరు	4	0	0
కైకలూరు తా॥ రైతుసంఘం	2	14	0
ముక్కొల్లుపాడు	82	0	0
ఈదుప్పగల్లు	50	0	0
గూడూరు	25	0	0
తుమ్మలపాలెం	25	0	0

అఖిలభారత రైతు మహాసభకు విరాళాలు

ముట్నలిగుంట	11	0	0
పెదన	2	0	0
బందరు తా॥ రైతుసంఘం	151	0	0
కొర్లపాడు	5	14	0
అర్తమూరు	1	0	0
చినకొల్లపాలెం	0	8	0
సాతులూరు	1	8	0
తేలప్రోలు	4	0	0
పెదపారుపూడి	15	0	0
ఆగిరపల్లి	53	0	0
గొల్లపల్లి	40	0	0
పోనసానిపల్లె	30	0	0
మడిచర్ల	40	0	0
పల్లెర్లమూడి	40	0	0
రేమల్లి	31	8	0
యీదులగూడెం	41	8	0
గోగులంపాడు	28	0	0
గొరపాడు	5	0	6
మల్లవల్లి	65	0	0
మర్సపూడి	57	2	3
మునునూరు	72	8	0
గుడిపాడు	40	0	0
చింతలపల్లి	12	0	0
జంగంగూడెం	10	0	0
నెక్కలం	4	0	0
ముక్కొల్లుపాడు	87	0	0
అన్నవరంశివారు			
వెంకటాద్రిపురం	42	0	0
నరశింగపాలెం	28	12	0
రమణక్కపేట	15	0	0
పోతురెడ్డిపల్లి	1	0	0
వలసపల్లి	34	0	0
శోభనాపురం	23	0	0
యీదర	88	0	0
క్రిష్ణవరం	36	0	0
తోటపల్లి	13	0	0
నూగొండపల్లి	25	4	0
తాడేపల్లి	5	0	0
పెదాగిరపల్లి	45	0	0
వడ్లమాను	9	0	0
కమ్మవారిపాలెం	25	0	0
తుంగలవారిపాలెం	4	10	0
బాదదేవరపల్లి	71	8	0
త॥ కొత్తపాలెం	26	0	0
తలగడదీవి	11	4	0
గణిపేశ్వరము	2	4	0
కమ్మనమోల	1	9	0
నంగిగడ్డ	100	0	0
చోడవరం	10	0	0
నాగాయిలంక	55	0	0
కొత్తపేట	15	0	0
అవనిగడ్డ	42	0	0
వి. కొత్తపాలెం	123	0	0
పెదపారుపూడి	15	0	0
బెజవాడ	35	0	0
వల్లూరిపాలెం	25	0	0
మొగల్రాజపురం	11	0	0
నందిగామ	102	8	0
కృష్ణాజిల్లా మొత్తం	12,862	8	3

గుంటూరుజిల్లా

నల్లపాడు	2	0	0
దోనేపూడి	19	0	0
తూర్పుపాలెం	62	0	0
నల్లూరుపాలెం	178	0	0
రేపల్లె	43	0	0
బొబ్బర్లంక	15	0	0
బోడాయిపాలెం	1	0	0
పల్లెకోన	57	8	0
వెల్లటూరు	8	0	0
కనగాల	72	0	0
ఐలవరం	41	0	0
భట్టిప్రోలు	10	0	0
పొన్నపల్లి	74	0	0
రేపల్లె తా॥ రైతుసంఘం	174	8	0
ముప్పాళ్ళ	21	0	0
లగడపాడు	30	0	0
అబ్బూరు	51	0	0
తక్కెళ్ళపాడు	29	8	0
కొమిరిపూడి	24	8	0
వడ్డపల్లి	20	0	0
వణిదం	10	0	0
కస్దల	29	4	0
దొడ్లేరు	9	0	0
వుగఖండ	11	0	0
ఫిరంగిపురం	36	0	0
మేడికొండూరు	13	0	0
అమీనాబాద	4	0	0
అందుకూరు	11	12	0
ఎనికేపాడు	15	0	0
లింగాపురం	29	0	0
అమరావతి	20	0	0
గురజవోలు } గుంటపాలెం }	11	0	0
కొల్లూరు	120	0	0
మొసలిపాడు	25	0	0
క్రాప	25	0	0
వరహాపురం	10	0	0
పొన్నెకల్లు	76	8	0
గొర్రెలవారిపాలెం	75	0	0
బండారుపల్లె	35	8	0
లచ్చన్నగుడిపాడు	11	12	0
మందపాడు	3	2	0
దామరపల్లె	1	0	0
గుంటూరుటౌను	74	0	0
క్రొత్తనంద్యాయపాలెం	12	0	0
వుప్పరపాలెం	6	0	0
పాతనంద్యాయపాలెం	10	0	0
బంగారురెడ్డిపాలెం	5	0	0
కొత్తపాలెం	3	0	0
వచ్చలతాడిపర్రు	12	0	0
నూతక్కి	9	2	0
పొన్నూరు - నిడుబ్రోలు	7	0	0
బోడిపాలెం	4	0	0
పూండ్ల	4	0	0

మాచవరం	1	0	0
పెదవడ్లపూడి	5	0	0
గూడవల్లి	39	1	0
రేపల్లి	25	0	0
నిమ్మగడ్డవారిపాలెం	80	0	0
వేలూరు	50	0	0
చిలకలూరుపేట	113	4	0
పాలపర్రు	110	4	0
గోరంట్లవారిపాలెం	135	8	0
రొంపిచర్ల	63	12	0
జొన్నలగడ్డ	7	8	0
కఠివరం	3	2	0
గుంటూరు	40	0	0
వరిమి	25	0	0
నల్లపాడు	13	0	0
బాపట్ల	20	0	0
తెనాలి తా॥ రైతుసంఘం	50	0	0
నర్సాయిపాలెం	260	0	0
అన్నవరం	16	0	0
దేవరపల్లి	1	0	0
యలవర్రు	15	0	0
మంచికలపూడి	26	0	0
ఖల్లుఖానుడుపాలెం	25	0	0
మొత్తం	2765	7	0

పశ్చిమగోదావరిజిల్లా

విల్లూరు	50	0	0
నడిపూడి	3	8	0
యలమంచిలిలంక	6	0	0
కొడమంచిలి	4	9	0
జిన్నూరు	2	0	0
జాలిపూడి	5	0	0
బొమ్మలూరు	4	0	0
రంగవోలు	10	0	0
సత్తరంపాడు	3	0	0
ఏలూరుటౌను	22	0	0
చాటపర్రు	0	4	0
వెంప	16	7	0
మచ్చపుర్రి	4	2	0
మల్లవరం	8	8	0
పండితవిల్లూరు	16	12	0
పెనుమంచిలి	0	8	0
ఆచంట	10	0	0
అత్తిలి	5	0	0
అన్నవరప్పాడు	0	8	0
పెనుమంట్ర	74	0	0
మాములూరు	13	8	0
నత్తారామేశ్వరం	3	0	0
పోలమూరు	2	0	0
కొణితవాడ	6	0	0
శృంగవరం	7	0	0
కొలివెన్ను	22	12	0
కానూరు	1	4	0
కొండేపాడు	8	0	0
శివపురం	5	0	0
వగడవరం	60	0	0

మల్లవరం	40	0	0
పినకడియం	77	0	0
పెదపాడు	5	8	0
పాతపెదపాడు	2	0	0
ఎండగండి	92	8	0
చినమిరము	1	0	0
రామన్నపాలెం	0	4	0
వదలి	5	0	0
కొతాలపర్రు	5	0	0
దేవ	5	0	0
చెరుకువాడ	1	4	0
పెనుగొండ	29	12	0
కొవ్వూరు	9	0	0
గోపాలపురం	32	0	0
వాడపల్లి	5	0	0
నిడదవోలు	0	4	0
తిమ్మరాజు పోలవరం	7	0	0
గాడిచర్ల	25	0	0
కొమ్ముచిక్కాల	1	0	0
కవితం	6	0	0
లంకలకోడేరు	28	0	0
రైలులో చిల్లరవసూలు	1	9	6
నేరేడుమిల్లి	3	8	0
గుమ్ములూరు	54	0	0
ఆచంట	158	11	6
యలమంచిలి	83	10	0
కాపవరం	5	0	0
చించినాడ	55	0	0
ఎర్రంపల్లి	12	2	0
ముదిచర్ల	5	0	0
మతంగూడెం	2	0	0
పురుషోత్తంపల్లి	6	0	0
నిడదవోలు	4	0	0
పెండ్యాల	1	0	0
మారంపల్లి	5	0	0
తాడేపల్లిగూడెం	5	0	0
కేదారం	10	0	0
పోతునూరు	65	0	0
చెరుకువాడ	1	0	0
కాడివేరు	1	2	0
మార్టేరు	2	0	0
సత్యవరం	1	0	0
పెనుగొండ	10	8	0
ఐతంపూడి	1	0	0
పడమరవిప్పర్రు	7	0	0
చిననింద్రకొలను	31	0	0
కేశవరం	2	0	0
విప్పర	21	0	0
నౌడూరు	1	0	0
కుణితివాడ	12	0	0
పాలూరు	8	0	0
మొత్తం	1327	5	0

తూర్పుగోదావరిజిల్లా

రామచంద్రపురం	58	0	0
మోదుకూరు	15	0	0
రామవరం	35	0	0
దుళ్ల	20	0	0
పేకి	30	0	0
కపిలేశ్వరపురం	15	0	0
ద్రాక్షారామ	10	0	0

(మిగతా 12 వ పేజీ)

ముస్లింల సెలవుకోసం హిందువుల తోడ్పాటు

పరేల్ (బొంబాయి) లోని జి. ఐ. పి. పన్కు-షాపులో 7000 మంది హిందువులు, 2000 మంది ముస్లిములు పనిచేస్తున్నారు. ఈ నెల 8 వ తేదీ ముస్లింల పండగదినం. సెలవుకోసం ముస్లిం కార్మికులు మేనేజరు దగ్గరకు డెప్యుటేషన్ వెళ్ళారు; మేనేజరు సెలవు నిరాకరించాడు. ముస్లిం కార్మికులు యూనియన్‌తో చెప్పుకొన్నారు. యూనియన్‌మాట వినలేదు మేనేజరు. యూనియన్ సభ యేర్పాటుచేసింది. రెండు వేలమంది కార్మికులు సభకువచ్చి, ముస్లిం సోదరుల కోరికను బలపరిచారు. సెలవు కోసం తయారుచేసినమహజరుమీద చూస్తుండగానే 4000 సంతకాలుపడ్డాయి. ఈహిందూ ముస్లిం ఐక్యతకు మేనేజరు లొంగిరాక తప్పిందికాదు. ముస్లింకార్మికులు సెలవు సాధించారు.

సంఘబలం ఉన్ననాడు—

కలకత్తా హార్బరు కార్మికులు, తమసంఘ నాయకత్వాన, పోర్టుట్రస్టు కమిషనర్ల అధ్యక్షునివద్దకు డెప్యుటేషన్ వెళ్లారు. ఇంజనీరింగు డిపార్టుమెంటు అధికారి అయిన రాస్‌ను వెంటనే తొలగించాలని కోరారు. వారం రోజుల్లో జవాబు వచ్చింది — రాస్‌ను రిటైరు కమ్మని కోరామని. ఎవరీ రాస్? ఇతన్ని తొలగించమని కార్మికు లెందుకు కోరాలి?

రాస్ కటిక నిరంకుశుడు. ఒక్క-క్షణం ఆలస్యంగా వచ్చినందుకు వందలకొలది కార్మికుల్ని ఇతను ఉద్యోగంలోంచి తొలగించాడు. ఇక జరిమానాలా నిత్యనైవేద్యం. అంతేకాదు. ఈ మధ్య క్రిస్‌మస్‌పండగ వచ్చింది. రాస్ ఏజంటులు కార్మికుల్లో ప్రవేశించారు. దొరగారికి బహుమానం ఇవ్వడం కోసం తలా రెండురూపాయి లివ్వాలని పీడించసాగారు. ఇవ్వకపోతే 'ఖబడ్దార్' అన్నారు. కార్మికులకోసం ఏర్పాటుచేసిన డిపోలలోంచి పంచదారను తీసుకుపోతుండే వాడు. ఇలాంటివాడు రాస్‌దొర.

ఈ దౌర్జన్యాలను అరికట్టాలని అధికారులను కోరింది యూనియన్. దీన్ని పెడచెవిని పెట్టారు అధికారులు. ఇక మహజర్లమీద కార్మికులందరిచేత సంతకాలు పెట్టించడం ప్రారంభించిందియూనియన్. ఈమహజర్లను కమీషనర్లఎదుట పెట్టింది. కమీషనర్లు విచారణపెట్టక తప్పిందికాదు. రాస్ నేరాలు రుజువయాయి. కాని, అతనిమీద చర్యతీసుకుంటే యూనియన్ పరపతి విపరీతంగా పెరుగుతుందని భయపడ్డారు అధికారులు. అందుచేత ఒక డిపార్టుమెంటునుంచి మరో డిపార్టుమెంటుకు మార్చారు. కాని "పుర్రెను పుట్టిన బుద్ధి పుడకలతోగాని పోదు"గా. యూనియన్ సభ్యుల్లో ముఖ్యుల్ని, నలభైమందిని అకారణంగా సస్పెండు చేశాడు. కార్మికులు బెదరిపోకుండా తమ సంఘాన్ని బలపరచుకొన్నారు. హార్బరు మొత్తం పనివారిలో ముప్పాతికపాళ్లకు పైగా సంఘంలో చేరారు. డెప్యుటేషన్ నడిపారు. రాస్ పీడ వదిలించుకొన్నారు.

తమ సంఘం నాయకత్వంకింద కార్మికులందరూ ఏకముఖంగా నిలబడి నిరంకుశత్వాన్ని, అవినీతిని, ఎదుర్కొ-ని గెలుపొందారు.

రైల్వే కార్మికుని కార్యదీక్ష

పాకాలలోని రైల్వే కార్మిక సంఘానికి సహాయకార్యదర్శి కామ్రేడ్ మునిరత్నం. లోకోషెడ్డులో ఇంజన్ పిట్టర్ ఇతను. ఇటీవల పెంచోడు గ్యాంగుపనివారు ట్రిడ్జెన్ ఇంజనీరు నిరంకుశత్వం గురించి అకామ్రేడ్‌కు రాసుకున్నారు. వెంటనే మునిరత్నం అక్కడికి వెళ్లాడు. అక్కడి పరిస్థితులన్నీ విచారణ చేసి, తిరిగి వెంటనే తొందరపనిమీద పాకాల బయలుదేరాడు. రేణిగుంటలో మెయిలుకు అందిచ్చే ప్యాసెంజరులో బయలు దేరాడు. దారిలో యింజను చెడిపోయింది. మెయిలు తప్పిపోతుందేమో అని ప్రయాణీకులు ఆరాటపడసాగారు. డ్రైవరు ఎంత గింజుకొన్నా లాభంలేక పోతోంది. మునిరత్నం వెళ్ళాడు. నాలుగు నిముషాల్లో చెడిపోయినచోట సీల అమర్చి సరిచేశాడు. రైలు చరచరా సాగిపోయింది.

ఘోరప్రమాదం

కొత్తగూడెం బొగ్గుగనుల కార్మికులకు తగిన మంచినీటిసౌకర్యంలేక ఎంతో ఇబ్బంది పడుతుండేవారు. ఎంతో ఆందోళన చేయగా స్టేషన్ సమీపంలో మంచినీళ్ల టాంకు ఒకటి కట్టారు. నీళ్ళుపట్టుకోవడంకోసం దీనికి నాలుగుగోడలకి నాలుగు కుళాయిలు అమర్చారు. ఈనెల మొదటితేదీని ఇక్కడ నీళ్ళు పట్టుకోడానికి వదలినారు. ఆ మరునాడు మధ్యాహ్నం కొంతమంది స్త్రీలు బట్టలు ఉతుక్కో-డానికి అక్కడికి వెళ్ళారు. ఉన్నట్టుండి టాంకు నాలుగుగోడలు కూలిపడ్డాయి. 6 గురు స్త్రీలు వెంటనే మరణించారు. 4 గురు గర్భవతులు. మరి ముగ్గురు స్త్రీలకు ఒక బాలికకు గట్టి దెబ్బలు తగిలాయి. వీరినందరిని వెంటనే హాస్పటల్‌కు చేర్చారు. టాంకు నిర్మాణం అవకతవకలుగా ఉండడమే ఈఘోరప్రమాదానికికారణం. ఇందుకు పూర్తి బాధ్యత అధికారులదే. వెంటనే యీవిషయం విచారణచేసి, నష్టపడిన కుటుంబాలకు తగిన నష్టపరిహారంఇప్పించాలని 300 సంతకాలతో నైజాంప్రభుత్వ ప్రధానమంత్రికి, లేబరు ఆఫీసరుకి, కలక్టరుకు మహజరు పంపారు. న్యాయమైన ఈ కోర్కెను అధికారులు వెంటనే నెరవేర్చాలి.

సంఘం విలువను గుర్తించారు

గుంటూరు మునిసిపాలిటీలో పనిచేసే పాకీపనివారు దాదాపు 400 మంది ఉన్నారు. వీరిలో రెండువంతులు యానాదులు, ఒకవంతు రెల్లీలు. వీరిలో వీరికి తగాదాలు; సంఘం అంటే మొదట్లో వీళ్లందరికీభయం అనుమానం కూడాను. కాని నీళ్ళ ఇబ్బందుల్ని తీసుకొని ధైర్యంతో పనిచేయసాగిన కొద్దీ కార్మికుల అనుమానాలు అంతరించాయి. సంఘాన్ని బలపరచుకోసాగారు.

గత మాసం చివరి రోజుల్లో హెల్తుఆఫీసరు దగ్గరకు డెప్యుటేషన్ వెళ్దామంటే ముందుఅంతా వెనుకదీశారు. కాని, డెప్యుటేషన్ బయలుదేరిన తరువాత, క్రమంగా రెండు వందలమంది కలిశారు. ఒకరినిచూచి ఒకరు ఉత్సాహపడ్డారు; సంఘశక్తిని గుర్తించారు. ఇబ్బందులన్నీ తీర్చుకోగలమని ఆత్మవిశ్వాసంపొందారు. ఆఫీసుపెట్టుకోడానికి స్థలం కోసం అప్లికేషన్ పెట్టుకోండి; తగు ఏర్పాట్లు చేస్తామనీ, చౌక బియ్యం డిపోఏర్పాటుచేస్తామనీ, రాత్రిపాతశాలపెడితే తగుసాయంచేస్తామనీ, అధికార్లు వాగ్దానంచేశారు. ఈ విధంగానే నిర్భయంగా కమిషనరు వద్దకువెళ్లారు; తమ హక్కు-లను గురించి ఆలోచిస్తానని అతనివద్దవాగ్దానం పొందారు; ఈ కృషిఫలితంగా ఆదివరకు సంఘంఅంటే ఉండే వ్యతిరేకత అంతా అంతరించింది.

(7 వ పేజీ తరువాయి)

పనలపూడి	17	0	0
కొరిమెర్ల	68	0	0
వాకతిప్ప	11	0	0
పామర్రు	50	0	0
తాపేశ్వరం	14	0	0
సొమ్పెల్లి	10	0	0
కాకినాడ	25	0	0
బంగలపూడి	27	0	0
కొండేపూడి	40	0	0
రాజుపాలెం	30	0	0
శీతానగరం	30	0	0
రఘుదేవపురం	50	0	0
ముగ్గళ్ల	20	0	0
ఇనుగంటివారిపేట	15	0	0
వెదుళ్ళపల్లి	20	0	0
రాజంపేట	5	6	0
దోసకాయలపల్లి	120	0	0
రాఘవాపురం	15	0	0
పిఠాపురం తాలూకా	19	13	9
యేడిద	12	0	0
కొత్తపల్లి	100	0	0
అమలాపురం	21	0	0
విలసవల్లి	11	0	0
వాడపర్రు	10	0	0
సన్నవిల్లి	2	0	0
గొల్లపల్లి	10	0	0
పెదగొల్లపల్లి	20	0	0
వుపూడి	5	0	0
గద్దనపల్లి	25	0	0
అంబాజీపేట	14	0	0
సోమిదేవరపాలెం	5	0	0
గున్నేపల్లి	2	0	0
కూనవరం	21	0	0
వుప్పలగుప్తం	8	0	0
రాజమండ్రి	4	0	0
మల్లం	10	0	0
వాడవల్లి	2	0	6
పురుషోత్తపట్నం	2	0	0
అయినాపురం	60	0	0
గంగదేవరపాడు	15	0	0
గోసవీడు	21	0	0
కిసినకుర్రు	3	0	0
తాటిపాక	51	8	0
కడలి	20	8	0
మొగలికుదురు	19	0	0
సోవపల్లి	5	0	0
సావరం	1	8	0
రాజోలు	2	0	0
రాయవరం	5	0	0
మండపేట	32	0	0
రాఘవరం	5	0	0
అంతర్వేది కోవెలఫిర్కా	200	0	0
సామర్లకోట	2	0	0
మొత్తం	1496	5	9
కడపజిల్లా			
అంకాళ్ళమ్మగూడూరు	5	0	0
పగిడిపల్లి	5	0	0
కడపజిల్లా మొత్తం	10	0	0
బళ్ళారిజిల్లా			
బళ్ళారి	18	8	0
నైజాం			
అల్లీనగరం	35	8	0
కొమ్మినపల్లి	25	10	6
నైజాంచ్దేటు మొత్తం	61	2	6
చిత్తూరుజిల్లా			
తిరుత్తని	3	0	0
నెల్లూరు			
నెల్లూరుజిల్లా రైతుసంఘం	425	0	0
కర్నూలుజిల్లా రైతుసంఘం	229	0	0
వ్యక్తులద్వారా	80	10	0
హుండీలద్వారా	25	2	8
కంకటపాలెం	9	6	0
అన్నిజిల్లాలమొత్తం	19428	9	10
అ.భా. రైతుమహాసభకువచ్చిన			
మొత్తం విరాళాలు రు.	74,007	3	0

సవరణలు

15-3-44 సంచికలో ప్రచురించబడిన వేమూరి గోపాల్తుగారి కోడలు శీతామహలక్ష్మమ్మ అనేదానికి బదులు వేమూరి గోపాలయ్యగారి కోడలు లక్ష్మీకాంతమ్మ అనిసవరించుకోవాలి.

అదేసంచికలో కృష్ణాజిల్లాలిస్టు క్రింద ప్రచురించబడ్డ ఏలూరును ప. గోదావరిజిల్లా ఏలూరుగా మార్చుకోవాలి.

ప్రజాశక్తి చందావివరాలు

★

సంవత్సరం చందా	5—0—0
అర్ధసంవత్సరం చందా	2—8—0
మూడుచెలల చందా	1—4—0

కార్యదీక్షకు పురికొల్పే చిత్రప్రదర్శనలు

ఎంత ప్రయత్నించాను చిత్ర ప్రదర్శనల్ని తీరిగ్గా చూద్దామని; అందరికన్నా ముందులేచి అడావిడిగా బయల్దేరాను. ఉదయాన్నే. మిట్టమధ్యాన్నం, మండు ఎండలో వెళ్ళి చూచాను. ఇక సాయింత్రం, రాత్రుళ్ళ సంగతి చెప్పనక్కరలేదు. లాభం లేకపోయింది. ఆ రెండు రోజులూ ఏ వేళప్పుడు వెళ్ళినా— తరుగులేని ఒక మహాప్రవాహం లాగా ప్రజలు చిత్రాలముందు అలా సాగిపోతూనే ఉన్నారు. స్త్రీలు, పురుషులు— వృద్ధులు, యువకులు—బీదలు, ధనికులు—వీరు వారనే భేదం లేకుండా అంతా ఆ చిత్రాలవంక చూస్తూ అవి యిచ్చే సందేశాన్ని అందుకుంటున్నారు.

ఇదంతా బొమ్మలు చూచే వట్టి ఉబలాటమేనా? కాదు. చూడండి. ప్రభుత్వ వ్యవసాయ శాఖ ప్రదర్శనం ఉంది. మేలురకపు పండ్లను, కాయగూరలను ఉత్పత్తిచేసే పద్ధతులను బోధించే ప్రదర్శనశాల; ఆరోగ్యపద్ధతులను వివరించే చిత్రప్రదర్శనం ఉన్నాయి. రైతు యువకులు నేర్పరితనం ఉట్టిపడేలా అల్లిన చరణాకోళ్ళు మొదలైనవి ప్రదర్శనకు పెట్టబడి ఉన్నాయి. ఆవరుసలోనే ఉన్నాయి సోవియట్ చిత్రశాల; బెంగాల్—ఒరిస్సా కరువుదృశ్యాల ప్రదర్శనలు. కాని, మరే ప్రదర్శనా ఆకర్షించనంతగా ఈ రెండూ ప్రజల నాకర్షించాయి.

పరిస్థితుల ప్రతిబింబం

ఇందులోనే కనబడుతూంది నేటి పరిస్థితుల ప్రతిబింబం. ఈనాడు దేశచరిత్రలో కనివిని ఎరుగని ఒక భయంకరమైన కరువును గడచివచ్చాం. వచ్చామోలేదో, అంతకన్నా భయానకమైన కరువు అప్పుడే కోరలుసాచుతూంది. అందరూ ఏకమై అదుకొంటేనేగాని ముక్తిలేదని బెంగాల్, ఒరిస్సా, రాయలసీమలు కోటిగొంతులతో హెచ్చరిస్తున్నాయి.

అంతర్జాతీయంగా వీరరెడార్మీ ప్రపంచ ప్రజాస్వాతంత్ర్య యుద్ధాన్ని తుదిఘట్టానికి చేరుస్తూంది. పరస్పర సద్భావంతోను, అన్యోన్య అనురాగంతోను, బంధింపబడిన వివిధజాతుల సమ్మేళనం సాధించగల ఘన కార్యాలను అడుగడుగునా ప్రదర్శిస్తూంది.

మళ్ళీ కరువు దేవతకు నైవేద్యంకాకుండా ఉండేమార్గం ఆలోచించడానికి; జీవితంలో శాశ్వతశాంతి సౌఖ్యాలనుభవించగల విధానం తెలుసుకోడానికి, ప్రజలు ఉవ్విళ్ళూరడంసహజమేకదా! ఈ తహతహే మహాసభకువచ్చిన వేలాది ప్రజల్ని బెంగాల్ కరువుదృశ్యాల పైపు, సోవియటు ప్రదర్శనవైపు నడిపింది.

ఐకమత్యంలేకపోతే—

పంట పుష్క-లంగా పండింది బెంగాల్‌లో. అయినా కరువుజాడల్ని కనిపెట్టారు కమ్యూనిస్టులు. ముందుగానే హెచ్చరించారు. ఎవరూ లక్ష్యంచేయలేదు. చూస్తుండగానే వారన్నంతా అయింది. ధరలు పెరిగిపోయాయి దురాశాపరుల ఆగడాలకు అంతులేకపోయింది. ప్రభుత్వ అసమర్థత వీరి రాక్షసత్వానికి అవకాశమయింది. ముస్లింలీగు - హిందూమహాసభల తగవులాటలు వీరికి పట్టుగొమ్మలయాయి. రాజబాటలన్నీ పీనుగపెంటలు కాసాగాయి. ఈ భయంకరచరిత్ర అంతాకళ్ళ ఎదుట నిలిచింది - బెంగాల్ కరువుచిత్రాల ప్రదర్శనశాలలో. ఈ కరువునుగురించి ఎన్నో ఉపన్యాసాలు విన్నాం - ఎంతో చదివాం. వాటిలో లేనిమహత్తరశక్తి ఈచిత్రాల్లోఉంది. నిలబెట్టి ప్రజల దృష్టిని, ఆలోచనల్ని, ఆకర్షిస్తూంది.

ఈ చిత్ర ప్రదర్శనల్ని ప్రారంభిస్తూ (13 వ తేదీ సాయంత్రాన) కామ్రేడ్ ముజఫర్ అహమద్ ఈ విషయాన్నే చెప్పాడు :

"మీకు అర్థమయ్యే తెలుగుభాషలో నేను మాట్లాడలేను. కాని, మీరు చూడబోయే చిత్రాలే గుండెల్ని జలదరింపజేసే భాషలో మాట్లాడగలవు."

నిజం. తమ పేరాశను ఒకరొద్దు రోలరుగా చేసి బక్క-చిక్కి-న అభాగ్యులనందరినీ నలగదొక్కి- నాశనం చేస్తున్న తిండిదొంగల దృశ్యాన్ని చూచినప్పుడు ఏ మానవుడు తన కర్తవ్యాన్ని గుర్తించకుండా ఉండగలడు? హిందూ, ముస్లిం, విదేశీ— తిండిదొంగలందరూ ఏకమయారు ప్రజల రక్తాన్ని పీల్చడానికి. వాళ్ళ నెదుర్కో-డానికి ప్రజలందరూ ఏకం కాకపోతే కలిగే ఉపద్రవం— అవిగో ఆ పీనుగుపెంటలు; నక్క-వలె పొంచి చూస్తున్న జపాను కిరాతకుల దృశ్యాలు వేనోళ్ల చాటుతున్నాయి. గుక్కెడు గంజినీళ్ళకోసం అలమటిస్తున్న అభాగ్య ఒరిస్సా యువతిని ఒకనరపశువు తన కామతృష్ణకు బలిచేశాడు. తన దుర్గతిని చెప్పుకుంటూ ఆమె బొటబొట కన్నీరు కార్చింది. ఈ దృశ్యం చూచి కరువు వల్ల తనకు రాగల ప్రమాదాన్ని ఏ సోదరీమణి గుర్తించకుండా ఉండగలదు?

"బెంగాల్‌లో మొన్నటి కరువు నివారణకు ఇతరప్రాంతాల ప్రజలందరూ, జాతిమత భేదం లేకుండా తోడ్పడ్డారు. అంతకన్నా భయంకరమైన కరువు బెంగాల్‌ను మళ్ళా కబళించబోయే జాడలు కనబడుతున్నాయి. ప్రజలందరూ ఏకమై పూనుకుంటే ఈ కరువును నివారించగలం" అని ముజఫర్ అహమ్మద్ ఇచ్చిన సందేశాన్ని ప్రజలు తప్పక అమలు జరుపగలరు.

సోవియట్ ఆదర్శం

"ప్రజలక్షేమాన్ని ఆలోచించే ప్రభుత్వమే ఉంటే ఏదేశమైనా ఇలా సిరిసంపదలతోను, శాంతి సౌఖ్యాలతోను తులతూగదా!" ఇప్పటి సమాజజీవనంలో తలపండిన ఒక వృద్ధురాలు సోవియట్ చిత్రాలను చూచి అన్నమాటలివి. తనగ్రామంలో, తనచుట్టూ, నిత్యమూ చూస్తున్నస్థితిగతుల్లాంటివే రష్యారాజ్యంలో పాతికేళ్ళక్రితం ఉండేవి. కాని ఇప్పుడో! తన ఊహలకందని సిరిసంపదలను తనతోడి రైతులక్కడ అనుభవిస్తున్నారు. తన గ్రామంలో ప్రజలు రెక్క-లువిరుచుకు చేసే పనంతా అక్కడ యంత్రాలే చేస్తున్నాయి. అక్కడి రైతులు చేయవలసిందంతా పాటలు పాడుతూ ఆయంత్రాలను నడపడమే. పనిపాట్లు పూర్తికాగానే నృత్యగానాలతోను, సినీమాలు, నాటకాలతోను కాలక్షేపం చేస్తున్నారు. ప్రతిరోజూ కావలసినంత విశ్రాంతి. బిడ్డల సర్వతోముఖ అభివృద్ధికి కావలసినన్ని సౌకర్యాలు-ఇవన్నీ చూచి ఆముసలమ్మ అలా అనడంలో ఆశ్చర్యం ఏముంది? అయితే, ఇంతమార్పు ఎలాసాధ్యమయింది? "కష్టపడి పనిచేసేవారు కష్టానికి తగిన ప్రతిఫలం అనుభవించాల"న్న మార్క్సు సూత్రాన్ననుసరించి సోవియట్ నాయకులు తమదేశ పరిస్థితుల్ని సరిదిద్దారు. "ప్రపంచంలోని ఇతరదేశాల్లో అనేకమంది ప్రముఖులుకూడ ఇలాంటి వెన్నో ఊహించారు. కాని వారు ప్రజల్లోకి వెళ్ళి పనిచేయకపోవడంవల్ల, అవి ఊహలుగానే ఉండిపోయాయి. రష్యారాజ్యంలో నాయకులు ప్రజలను సంఘటితపరిచి, అసంఘటితశక్తినాధారంగా తీసుకొని సమాజ పునర్నిర్మాణానికి పూనుకున్నారు. మహత్తర విజయాలు సాధించారు. తరువాత ఈవిజయాలనుభగ్నం చేయడానికి జరిగిన కుట్రలనన్నిటిని ఆప్రజలే ఎదుర్కొ-ని, శత్రువులను తరిమికొట్టారు." అని కామ్రేడ్ పృధ్వీసింగ్ సోవియట్ చిత్ర ప్రదర్శనను ప్రారంభిస్తూ చెప్పారు. సోవియట్ ప్రజ, కామ్రేడ్ లెనిన్, స్టాలిన్ల నాయకత్వాన సాధించుకున్న సౌఖ్యరాశిని బూడిదపోగు చేయడానికి నాజీనరహంతకులు ఉరికారు. కలకలలాడే పట్టణాలకు ఈ నరాధములు పట్టించినగతి, అక్కడి స్త్రీలను, బిడ్డలను చేసిన చిత్రవధ మరవరాని దృశ్యాలుగ ఆప్రదర్శనశాలలో కళ్ళముందు నిలిచాయి. ఈకిరాతకులకు తగిన శాస్తిచేసి, ప్రపంచంలో ఈ చీడపురుగులు లేకుండా చేయడానికి వీర రెడార్మీ విజయయాత్రను ప్రారంభించింది. సోవియట్‌లోని వివిధ జాతులు ఒక్కటై, రెడార్మీకి మద్దతుగా నిలిచాయి. ఆటపాటలతో ఉల్లాసంగా ఉండే యువతి, మరఫిరంగులను చేసే నేర్పరురాలయింది; సైనికదుస్తులు ధరించి నాజీలపాలిటి మృత్యుదేవతఅయింది. కబుర్లతో కాలంగడిపే ముదుసలి తుపాకిబట్టి గెరిల్లాయుద్ధం సాగిస్తున్నాడు. బాలబాలికలు తమ శక్తికొలది సాయంచేస్తున్నారు.

మనంకూడా

సోవియట్ ప్రజ సాధించిన విజయాలు మనక్కూడా సాధ్యమే. కాని, ఈలోగానే నాజీ హిట్లర్ తమ్ముడైన టోజో మన దేశం పైకిదుముకజూస్తున్నాడు. దేశరక్షణకు మనం కూడా ఏకమై నిలవాలి అన్నదీక్షను సోవియట్ చిత్రాలు ప్రజల్లో బలపరిచాయి.

కిరసనాయిలు దొంగవ్యాపారం

★

ఉయ్యూరు గ్రామములో ఊర వెంకయ్య అనే కిరసనాయిలు వర్తకుడున్నాడు. ఈనెల 6 వ తేదీ రాత్రి పెదముత్తేవి గ్రామవాసి తాతయ్యఅనే కోమటి యిద్దరు లంబాడీలను వెంటబెట్టుకొని, ఇతనివద్దకువచ్చి ఒక గ్యాస్ లైట్ టాంక్, రెండు మామూలు డబ్బాల నిండా కిరసనాయిలు పోయించుకున్నాడు. దుకాణమునుండి బయటికివచ్చిన వెంటనే ప్రజలు, రైతుసంఘ వర్క-ర్లుకలిసి ఇతన్ని పట్టుకొని, కిరసనాయిలుతోసహా పోలీసు స్టేషనుకు వప్పగించారు. జిల్లా కలక్టరుకు వెంటనే టెలిగ్రాం యిచ్చారు.

సవరణ

ఈ సంచికలో 3 వ పేజీ 4 వ కాలంలో "దేశభక్తులు ముందంజవేయాలి" అనే శీర్షిక క్రింద 4 వ లైనులో, రాధాబాయి సుబ్బరాయన్ అనడానికి బదులు సరోజినీదేవి జిన్నాతో కలసి మాట్లాడినట్లు అచ్చుపడింది. ఈ సవరణను పాఠకులు గమనించ ప్రార్థన.

రైతు సంఘానికే విజయం

★

గుంటూరుజిల్లా పొగాకు మార్కెటింగు కమిటీ ఎన్నికలు ఈనెల 17 వ తేదీని జరిగాయి. మొత్తం 9 స్థానాల్లో ఒకటి నామినేటెడ్ స్థానం. మిగతా ఎనిమిదింటిలో ఏడింటికి రైతుసంఘ ప్రతినిధులు ఎన్నుకోబడ్డారు.

వర్తకుల స్థానాలకు దేవిశెట్టి అప్పారావు, పి. లోకనాధం, కొల్లూరు వెంకటేశ్వరరావుగార్లు (ముగ్గురూ రైతుసంఘ అభ్యర్థులు) పోటీ లేకుండా ఎన్నుకోబడ్డారు.

ఒంగోలు, బాపట్ల స్థానానికి కొల్లా వెంకయ్య (గుంటూరుజిల్లా రైతుసంఘాధ్యక్షుడు) గారు 399 ఓట్ల మెజారిటీతోను, గుంటూరు స్థానానికి నెలకుదుటి నాగేశ్వరరావు 536 మెజారిటీతోను, నరసారావుపేట - పల్నాడు - వినుకొండ స్థానానికి కరణం నరసింగరావుగారు 1095 ఓట్ల మెజారిటీతోను, స్థానిక సంస్థల స్థానానికి కంఠంనేని కోటేశ్వరరావుగారు 377 ఓట్ల మెజారిటీతోను ఎన్నుకోబడ్డారు.

సత్తెనపల్లి-తెనాలి-రేపల్లె స్థానానికి రైతుసంఘ అభ్యర్థితో పోటీచేసిన చావగాల కృష్ణబ్రహ్మంగారు 290 ఓట్ల మెజారిటీతో గెలిచారు.

రైతుసంఘాని కిలాంటి అఖండ విజయాన్ని చేకూర్చిన రైతులకు, రైతు పెద్దలకు, ప్రజాసేవకులకు కొల్లా వెంకయ్యగారు ధన్యవాదా లర్పిస్తున్నారు.

కృష్ణాజిల్లా బట్టల వ్యాపారస్తులకు హెచ్చరిక

★

మద్రాసు బట్టల వ్యాపారపు కంట్రోలు ఆర్డరు 1943, లైసెన్సు 6 వషరతును వ్యాపారస్తులు గమనించుటలేదని ప్రొవిన్షియల్ టెక్సుటయిల్ కమీషనర్‌వారికి తెలియవచ్చినది. సదరు 6 వ షరతు అత్యవసరము, అతి ముఖ్యము అయియున్నది. 6 వ షరతు ప్రకారం ప్రతి వ్యాపారస్తుడును ప్రతి నగదు, అరువు అమ్మకములకు రసీదులను (అనగా బిల్లులను) డుప్లికేటు (రెండూ)గా వ్రాసి, బట్టఖరీదుచేసిన ప్రతివారికిని యిచ్చి తీరవలెను. 6 వ షరతు ప్రకారం ప్రతిబిల్లు పైని అన్ని వివరములు అనగా మిల్లుపేరు, ట్రేడ్‌మార్కు-, ట్రేడ్ నెం, బట్టపేరు, ఖచ్చితముగా ఉండవలెను. ఒరిజినల్ బిల్లును ఖరీదు చేసినవారికి యిచ్చి, డూప్లికేటును బిల్లు పుస్తకములో వుంచవలెను. సదరు 6 వ షరతును ఏ వ్యాపారస్తుడుగాని ఉల్లంఘించిన ఎడల చట్టప్రకారం డిఫెన్సు ఆఫ్ యిండియా రూల్సుప్రకారం చర్య జరుపబడునని యిందు మూలముగా తెలియపర్చడమైనది.

టెక్సుటయిల్ కంట్రోలుఆఫీసు బెజవాడ ది 9—3—44	యు. అబ్రహాం కృష్ణాజిల్లా టెక్సుటయిల్ కంట్రోలు ఆఫీసర్ బెజవాడ.

జీవితానికి, సాహిత్యానికి సంబంధం

నవకవులకు రాహుల్ సాంకృత్యాయన్ ప్రబోధం

మహాపండిత్ శ్రీ రాహుల్‌సాంకృత్యాయన్, శ్రీ గోపాల్ హల్దార్, పృథ్వీసింగ్, బంకిం ముఖర్జీలను సన్మానిస్తూ బెజవాడ అభ్యుదయ రచయితల సంఘం ఈనెల 1౦వ తేదీని సాహిత్యసభజరిపింది. సభకు శ్రీయుత ఏ. రాధాకృష్ణమూర్తి ఎం. ఏ. గారు అధ్యక్షత వహించారు.

ఈ మహాసభకు వచ్చిన బెంగాల్ వైజ్ఞానిక దళంవారు ఉషాదేవి నాయకత్వం క్రింద ఒక కరువుగీతాన్ని పాడి శ్రోతల గుండెలను కరగించివేశారు.

రాజకీయాలు : సంస్కృతి

నిదప గోపాల్‌హల్దార్ 'రాజకీయాలూ - సంస్కృతి' అనే విషయంగురించి ఉపన్యసించారు.

తాను కాలేజీలో చదువుతుంటున్నప్పుడు తనకు సాహిత్యపరిచయం కలిగిందనీ, జైలు నుండి బయటపడ్డాక రైతులోకంతో పరిచయం కలిగిందనీ అన్నారు. వారు మొదట భాష, భాషాతత్వం, సాంఘికశాస్త్రం, రాజకీయాలు తెలుసుకొని, పరిపక్వదశలో మార్క్సిజాన్ని చేరుకున్నాం అన్నారు.

విజ్ఞానం గురించి మాట్లాడుతూ, విజ్ఞానం బజారులో దొరికే వస్తువుకాదన్నారు. విజ్ఞానం జీవితంతో సంబంధంలేనిదని అనుకోవడం శుద్ధపొరబాటనీ, యీనాడు సారస్వతంక్రింద చెలామణీఅయ్యే చౌకరకపు సరుకంతా నిజమైన సాహిత్యం కానేరదనీ హల్దార్ స్పష్ట పరిచారు. మానవునికీ, జంతువుకూ, భేదం సంస్కృతే. ఆదిలో మానవునికీ ప్రకృతికీ జరిగిన సంఘర్షణ ఫలితంగా ఉద్భవించింది సంస్కృతి. పశువులు ప్రకృతిని జయించ లేవు; మానవుడు ప్రకృతిని గెలిచి భుక్తి మార్గాన్ని అన్వేషించి, విజయం సాధించాడు. దాని ఫలితంగా మానసికంగా పెరుగుతూ వచ్చాడు; ఒక ఉన్నతమైనస్థానాన్ని చేరేడు. ఈ పరిణామమే సంస్కృతి.

"తిండికిముఖ్యం ఉత్పత్తిసాధనాలు మానసిక వికాసంతో యీ సాధనాలు కూడా మారుతూవచ్చాయి. సంస్కృతి అంటే కేవలం సాహిత్యం వగైరా కళలేకావు. శాస్త్రం కూడా సంస్కృతే. ఉత్తమశాస్త్రాన్ని అభివృద్ధిచేయడంలోనే మానవసభ్యత ప్రతిఫలిస్తుంది.

సంస్కృతి - రాజకీయాల అవినాభావ సంబంధం

"సంస్కృతి-రాజకీయాలమధ్య అవినాభావ సంబంధంఉంది అని వేరుగా చెప్పనక్కరలేదు. ఉత్పత్తిశక్తుల అభివృద్ధికి సంస్కృతి గొప్పగా ఉపయోగపడుతుంది. బానిసత్వ లో ఉన్నప్పుడు కవులూ, కళావేత్తలూ ప్రజల్ని ఉత్తేజపరచి, స్వాతంత్ర్య సమరాన్ని సిరాముటంగా సాగించాలి. విరోధశక్తుల్ని నాశనం చేస్తే సంస్కృతి మరింత ఉచ్చస్థితిని చేరుకుంటుంది. మనదేశంలో మహత్తరమైన కళాసాంప్రదాయాలు సృష్టింపబడి ఉన్నవి. వాటిని మనం కాపాడి, అభివృద్ధికితేవాలి. ఆంధ్రుల్లో రామమోహన్, రవీంద్ర, బంకిమ్‌ల కంటె మిన్నయై గొప్పగా పోరాడగల అభ్యుదయరచయితలు లేకపోలేదు. ఆమహాకవుల ఉత్తేజకరమైన సందేశాల్ని ప్రజలకు అందజెయ్యకపోతే వాళ్ళకు మనం గొప్ప ద్రోహం చేసినట్లు అవుతుంది. కార్మిక కర్షకుల జీవిత సమస్యల్ని కథావస్తువుగా తీసికొని సాహిత్య ముఖమున చిత్రించినవాళ్లే నిజమైన రచయితలు, కళావేత్తలు. ఎవరు తమ భుక్తికోసం యెల్లప్పుడూ కష్టపడతారో, వారికోసం కళాన్నినడిపించడమే అభ్యుదయ రచయితల కర్తవ్యం. మనకు వచ్చే ప్రతి వొత్తిడిని యెదుర్కొని కవులు ముందంజవేయకపోతే మనకు భవిష్యత్తు శూన్యం!" (చప్పట్లు)

జీవిత సాహిత్యాల సన్నిహిత సంబంధం

హల్దార్ ముగించిన తర్వాత, త్రిపిటకాచార్య రాహుల్ సాంకృత్యాయన్‌గారు జీవిత సాహిత్యాల మధ్యవున్న సన్నిహిత సంబంధాన్ని విశదీకరిస్తూ హిందీభాషలో గంభీరోపన్యాసం చేశారు.

"భాష ఉద్భవించి 40 0 సంవత్సరాలకు పైగా ఐనప్పటికీ అది యీనాటికీ నూతనంగానే కనిపించుతూంది. జీవితం, భాషా మార్పు చెందుతూ ఉంటాయి. మార్పు లేకపోతే అవి నిర్జీవాలయి ఊరుకుంటాయి. ఆనాడు బౌద్ధమతస్థులు సనాతన ధర్మాల్నీ, కులతత్వభేదాలనూ, అంగీకరించేవారుగారు. ఆంధ్రదేశంలోకూడా ఆనాడు సనాతనులకున్నూ బౌద్ధులకున్నూ తీవ్ర వాదోపవాదాలు తరుచుగా జరుగుతూండేవి. కాని యిట్టి వర్ణభేదాలు మన దేశపు సరిహద్దుల వెలుపల కనబడటంలేదు. పాలితుడు, పాలకుడు అనే ఒక్కభేదమే కన్పిస్తూంది. టిబెట్టుదేశంలో యీ వర్ణభేదం శూన్యం' వెనక నాతో ఒక బ్రాహ్మణ ఫొటోగ్రాఫర్ టిబెట్టుదేశానికి వచ్చాడు. అబ్రాహ్మడు పురాణవర్ణనలప్రకారం లేదేమని ఆదేశస్తులు ఆశ్చర్యం ప్రకటించారు. భారతదేశంలో రకరకాల వర్ణాలుగల బ్రాహ్మణులు ఉంటారని నేను జవాబు చెప్పేను. పుస్తకంలోని బ్రాహ్మలు పూర్వం ఉండేవారేమోగాని, యిప్పుడెవరున్నారు? జీవితం అనుక్షణం మారిపోతున్నా యేవిధంగా పాత సాంప్రదాయాల పాచి వదలదో, అట్లాగే సాహిత్యంలోకూడాను!

"అభ్యుదయ రచయితలు పూర్వ సాహిత్యాన్ని ఖండించి ఏ కొత్తసాహిత్యాన్నో సృష్టిస్తారని కొందరు అపోహపడటం శోచనీయాంశము. పాత సాహిత్యాన్ని అవలంబనంగా తీసుకొని, నిత్యం పొందుతూన్న అనుభవానుభూతితో కవులు ముందుకు నడవాలి! పూర్వకవులైన కాళిదాసు, భవభూత్యాదులను విస్మరించుతారేమో అని కొందరి భయం. ఇది నిరాధారమైన భయమనక తప్పదు. పూర్వకవుల కావ్యాలు వెనుకటికంటె వెయ్యిరెట్లు ఎక్కువగా ఈ రోజున ముద్రింపబడు తున్నాయి. రష్యాలో షేక్స్‌పియర్ను ఎక్కువగా చదువుతున్నారు. కాబట్టి పాతసాహిత్యం పట్ల అభిమాన, ఆదరణలు పోలేదని ఋజువౌతూంది.

"జీవితానికీ సాహిత్యానికీ సన్నిహిత సంబంధం వుంది. నిజమయిన అభ్యుదయ రచయితలు హీనజాతుల్ని గురించి, దారిద్ర్యాన్ని గురించి తలపోసి, వారి దీనస్థితికి కారణమైన పరిస్థితులను చక్కబరచే మార్గదర్శకులు అవుతారు. దీనత్వమూ, దారిద్ర్యమూ కావ్య వస్తువులుగా స్వీకరించడానికి అనర్హములంటూ పాతపక్కీ కవిశేఖరుల అభిప్రాయం. కాని యిదికేవలం పొరబాటు. అజ్ఞానాంధకారంలో తడువుకోవడం లాంటిది. విప్లవానికి వీరు భావవాదంతో అడ్డుపడుతున్నారు. ఈలోకంలో కండ్లకు కట్టినట్లుగా కనబడే నరకయాతనలు ఏకొద్దిపాటి మనుష్యులు కల్పించినవే కాని దైవికము కాదు. ప్రపంచంలో రోజురోజుకూ ఉత్పత్తి ఎక్కువ అవుతూన్నా, యింకా దారిద్ర్యం విజృంభించుతున్న దేకాని తగ్గిపోవడంలేదు. కాబట్టి దీనివల్ల దారిద్ర్యాన్ని మానవులే సృష్టించినట్లు స్పష్టం అవుతున్నది.

"ఇటువంటి మనుష్యకల్పితమైన నరకాన్ని నందనవనంగా మార్చగలవారు ప్రజలకు సన్నిహితులైన కవులు. ఆధునిక కవిత్వంలో గొప్పశక్తి గర్భితమై, నిగూఢమైయున్నది. ప్రపంచమంతటా - రష్యాలోతప్ప - ఏనాలుగు అయిదు వందల కుటుంబాలకోతప్ప, ప్రజాసామాన్యానికి సుఖమన్నమాట లేనేలేదు. ప్రపంచంలో నాల్గోవంతైన బ్రిటిష్ సామ్రాజ్యం తన వలసరాజ్యాలను నిజసౌఖ్యానికిగాను ఉపయోగించుకొంటూంది. ఇంగ్లండు ధనికులకు సుఖకూర్చే పార్లమెంటుసభ్యుడు ఫిరంగులకు భయపడిపోడు, గాని మార్క్సు లాంటి రచయితల కమ్యూనిస్టు మ్యానిఫెస్టోలాంటి చిన్నపుస్తకాలను చూచి హడలిపోతాడు ఇప్పటికి వందయేండ్ల క్రితం పుట్టిన ఒకపుస్తకం ప్రపంచ రాజ్యాంగ దృక్పధంలో ఒక అపూర్వమైన, మహత్తరమైన విప్లవం తేగలిగింది.

మార్క్సు మానవశక్తిని బయల్పరిచేడు

"కర్మవాదంతో సంతృప్తిపడి నిస్తబ్దతలో వున్నప్రపంచానికి మొదటిసారిగా మార్క్సు మానవునిలోని మహత్తరశక్తిని బయల్పరచాడు. వారికి పోయేదేమిన్నీ లేదనీ, పోతే దాస్యమే పోతుందనీ ఆమహనీయుడు కార్మిక కర్షకులను ఉద్దేశించి ప్రబోధించాడు. తత్ఫలితంగా ఉదయించిన సాహిత్యజీవితం ఎనభై సంవత్సరాలకుపైగా మించుతుంది. దాని ఫలితంగా రష్యాలో ప్రజలుదాగుపడ్డారు. సాహిత్య మహత్తరశక్తికి ప్రబల నిదర్శనం రష్యా ప్రజావిప్లవం. ఇలాంటి సాహిత్యశక్తిని అభినవ కవులు ప్రయోగించి దేశ, ప్రపంచ, కళ్యాణానికి పాటుపడటం వారి విద్యుక్త కర్తవ్యమని నా నిశ్చితాభిప్రాయం. ప్రపంచ చరిత్రనే మార్చివేయగల మీ సాహిత్యశక్తినిగుర్తించి, ప్రజాబాహుళ్యపు సేవలో దానిని ఉపయోగించి నవకవులు చరితార్థులు కాగలరని ఆశిస్తున్నాను."

సాహిత్యంలో మార్పులు

రాహుల్జీప్రసంగం ముగిసినపిదప సుప్రసిద్ధ బెంగాల్ రైతు నాయకుడు బంకిమ్‌ముఖర్జీ యింగ్లీషులో "సాహిత్యంలో మార్పులు" అనే విషయం పైన ఉపన్యసించారు.

"ఏ సాహిత్యం కావాలి? అనే ప్రశ్న యావద్భారత దేశాన్ని కలవరపరుస్తోంది, ఉఘూతలూగిస్తోంది. ఆనాడు బౌద్ధవ్యాప్తివల్ల గొప్ప సంస్కృతీవిప్లవం సంభవించింది. అదేవిధంగా చరిత్రలో, సాహిత్యసంస్కృతులలో మహత్తర విప్లవోద్యమాలు తలచూపి విజృంభించినాయి. వెనక వైష్ణవమతం ప్రజానీకానికి దగ్గిరగా పోయి తన సందేశాన్ని వారికిఅందచేయగల్గింది. కనుకనేవైష్ణవధర్మం అంతటి పలుకుబడీ, దేశవ్యాప్తి సంపాదించగలిగింది. ఈనాడు దురదృష్టవశాత్తు సంస్కృతి ఏ కొద్దిమంది బుర్రల్లోనో వుండిపోయింది. అందువల్ల వాస్తవిక సంస్కృతి సృష్టింపబడటంలేదు. పరప్రభుత్వపు వొత్తిడివల్ల బానిస సంస్కృతి ఆధిక్యత శ్రుతిమించి రాగాన పడుతూంది. దేశంలో యెంత గొప్ప గొప్ప మార్పులు జరుగుతున్నా, ప్రజాసామాన్యానికి అదేమీ తెలియడంలేదు. ఢిల్లీకి యిరవై మైళ్ళలోవున్న రైతుకు ఢిల్లీలో జరుగుతూన్న గొప్ప రాజకీయ వివాదాలు గాని, నాగరికతగాని తెలియక అజ్ఞానాంధకారంలో తడువుకుంటున్నాడు.

మార్క్సు జోస్యం

"మార్క్సు యీనాటి సంస్కృతియొక్క భవిష్యత్తును ఆనాడే గుర్తించి, దానిని మన కొరకు వ్రాసిపెట్టినాడు. దానికి మార్గాన్ని సూచించాడు. పూర్వపు నాగరికతకు పట్టుగొమ్మగా పరిగణింపబడే బ్రాహ్మణులే యీనాటి బానిసత్వానికి బీజాలను నాటారు. నాలుగు నాణేలకోసం యేనాడు తమజీవితాన్ని అమ్మడానికి సిద్ధమయ్యారో ఆనాడే సంస్కృతి అస్తమించింది. ఆనాడు దేశంలో సమాజాన్ని అభివృద్ధిదిశగా సమీకరించే అభ్యుదయ శక్తులు యేమీలేవు. నానాసాహేబు లాంటివాళ్ళున్నా, మార్గాలు ప్రజలకుదూరమైనందున ఉద్యమం అణగారిపోయింది.

వంగ వాఙ్మయసేవ

"బంకిమ్‌చటర్జీలాంటికవులుమానవత్వాన్ని ప్రచారంచేశారు. తొలిసారిగా వ్యక్తిత్వాన్ని, భారతదేశాన్ని ఉద్దేశించి ప్రబోధించిన మహనీయుడు బంకిమ్ కవి. సాంఘిక సమస్యల్ని తీసుకొని కుటుంబంలోని పరస్పర సంబంధాల్ని విపులీకరిస్తూ కధలువ్రాసిన మహాకధకుడు శరశ్చంద్రుడు. రవీంద్రుడే మొదటిమారు దేశానికి అభ్యుదయమార్గాన్ని వ్రేలెత్తి చూపించిన మహాకవి. జాతి మత వైషమ్యాలను మరచిపోయి సోదర కవులందరూ దేశ స్వాతంత్ర్యోన్ముఖులై ముందుకు సాగాలి. ఇది కాలహరణమునకు వేళకాదని హెచ్చరిస్తున్నాను. ప్రపంచంలో పూర్వనాగరికతకు స్థానమేవుంటే అది కొలేరియన్లదే, అని నా అభిప్రాయం.

ఆంధ్రదేశంపట్ల కృతజ్ఞత

బంకిమ్ మాట్లాడిన తర్వాత, దేశభక్తుడూ, స్వాతంత్ర్య విప్లవయోధుడూ అయిన సర్దార్ పృథ్వీసింగ్ ఆంధ్ర దేశంపట్ల, ఆంధ్ర ప్రజానీకంపట్ల తన హృదయపూర్వకమైన కృతజ్ఞతను తెలియపరిచాడు.

"ఆంధ్రదేశం నాకు గావించిన సహాయాన్ని ఎన్నడూ యే పరిస్థితుల్లోను మరచిపోను, మరువలేను నా కృతజ్ఞతను సంపూర్ణంగా ప్రకటించుకోడానికి పరిస్థితులు అనుకూలం కాకపోయినప్పటికీ, ఆంధ్రదేశంపట్ల ఆంధ్రప్రజలపట్ల నాకు యేర్పడ్డ అపరిమితమైన ప్రేమాభిమానములను మాత్రము నా హృదయాంతరాళంలో భద్రపరచి ఉంచాను. మన నాయకులు జైళ్ళలో మ్రగ్గుతున్నారు. వారిని విడిపించుకొని దేశరక్షణ కృషికి పూనుకోవాలి. అట్టి కార్యదీక్ష ప్రజలలో పురిగొల్పడం అభ్యుదయ రచయితల బాధ్యతయై యున్నది."

ఉపన్యాసాలు ముగిశాయి పృథ్వీసింగ్ బెంగాలు కరువునిధి పోగుచేశారు. సభికులలో ఒకరు ఒక ఫౌంటెన్ పెన్ యివ్వగా, దానిని తిరుగ పృథ్వీసింగ్ వేలం వేశారు. పోటీపడి మరియొక సభికుడు ఆ ఫౌంటెన్‌పెన్నును యిరవై ఆరు రూపాయలకు ఖరీదుకు తనపేర వేలం కొట్టివేయించుకున్నాడు.

ఆంధ్రరాష్ట్ర అభ్యుదయరచయితల సంఘ కార్యదర్శి చదలవాడ పిచ్చయ్యగారి వందన సమర్పణతో సాహిత్యసభ ముగిసింది.

★ ధాన్య సేకరణ స్కీమును అమలుజరపడంలో

నైజాం స్థానికాధికారుల అక్రమాలు

నైజాం ప్రభుత్వం జారీచేసిన ధాన్య సేకరణ స్కీమును ఆంధ్రమహాసభవంటి ప్రజాసంస్థలు బలపరుస్తూ, రైతాంగంలో ఆ స్కీమును గురించి విరివిగా ప్రచారం చేస్తూన్నప్పటికీ, స్థానికోద్యోగులు కొందరు రైతుల్ని అనేక బాధలకు గురిచేస్తున్నారు. మధిరతాలూకా, చిన్నబీరపల్లి అనేగ్రామంలో ఫిబ్రవరి 16 వ తేదీని 5 గురు రైతుల్ని ధాన్యగ్రహణ శాసనంకింద పోలీసులు అరెస్టుచేశారు. వీరిలో చీదె సుబ్బయ్య, చంద్రా తిరుపతయ్య అంతకు పదిరోజులు ముందే రూల్సుప్రకారం పట్వారీకి స్టాకులిస్టు లిచ్చారు. ఆ తరువాత అధికారుల అనుమతితో గింజలు యింటికి తెచ్చుకున్నారు. పాకాల వెంకులు, చల్లా నారాయణ, చల్లా ముత్తయ్య అను ముగ్గురు రైతులుకూడా అధికార్లకు స్టాకులిస్టు లిచ్చియున్నారు. తరువాత, కైలు జరిగి (నూర్పిడి)నప్పుడు గింజలు మిగిలియున్నవనే నెపంతో కేసు పెట్టారు. పంచనామా (పంచాయతీ) వ్రాసేటప్పుడు, స్టాకులిస్టు లిచ్చినప్పుడే గింజలు దాచి తప్పులెక్కలు చెప్పినట్లు ఆరోపించబడింది.

అరెస్టులు - శిక్షలు

సూర్యాపేట తాలూకా భక్తళాపురం గ్రామంలో కామ్రేడ్సు డి. సుబ్బారావు, సి. తిరుమలరావు, బహిరంగసభ జరిపినారనే నేరంక్రింద పోలీసులు ఫిబ్రవరి 22 వ తేదీన అరెస్టుచేసి, కేసుపెట్టారు. కామ్రేడ్ సుబ్బారావును జమానత్‌మీద విడుదలచేశారు. ఇలాగే నల్లగొండ తాలూకా కొప్పోలు గ్రామంలో కామ్రేడ్ బి. మురహరిరావు ప్రభుత్వానికి రూల్సుప్రకారం యకరం 1 కి 2 మణుగుల చొప్పున ధాన్యం యివ్వవద్దని ప్రచారం చేశాడను నేరంపై 9 నెలల కఠిన శిక్ష, 300 రూపాయల జరిమానా, విధింపబడింది.

పాలేరుపట్టీ ఆంధ్రమహాసభ వారి తీర్మానం

అర్ధపంట పండినచోట్ల యకరానికి 2 మణుగులకు బదులు 1 మణుగు చొప్పున మాత్రమే వసూలుచేయాలనీ, నాల్గవవంతు పండిన భూములనుండి ఏమీ వసూలు చేయవద్దనీ, ఇటీవల నైజాంప్రభుత్వం ఉత్తరువులు జారీచేసింది. కాని, స్థానికాధికారులు దీన్ని అమలులో పెట్టడంలేదు. రైతుల్ని చూదామా అంటే నిరక్షరాస్యులు. ఈ కారణాలవల్ల అనేకగ్రామాలలో రైతులు స్థానికోద్యోగుల నిర్బంధాలకు గురియౌతున్నారు. గనుక ప్రభుత్వం యీ పరిస్థితుల్ని గమనించి, రూల్సు సరిగా అమలు జరిగేటట్లు చూడవలసిందని కోరుతూ ఆంధ్రమహాసభ పాలేరుపట్టీ కమిటీ తీర్మానం గావించింది.

సూర్యాపేట చౌకడిపోలో

సూర్యాపేట జనాభా 11 వేలకు పైగా ఉంది. సంవత్సరం క్రిందట బీదలకు కంట్రోలు రేటు ప్రకారం ఆహారపదార్థాలను సప్లయిచేయు నుద్దేశంతో, స్థానిక తహసీల్దారు షాహుకారులవద్ద, భూస్వాములవద్ద ధనం వసూలుచేసి నేల్సు సొసైటీ అనే పేరుతో ఒక చౌకడిపో తెరిపించారు. గత మాసం ఆఖరువారంలో ప్రజలకు గింజలు దొరక్క, బజార్లోకూడా గింజలు మాయమైనందున, ఆహారకమిటీ వాలంటీర్లు తహసీల్దారు వద్దకెళ్ళి ప్రజల యిబ్బందులను తెలియజేశారు. తహసిల్దారు తానేమీ చేయజాలననీ, ఎక్కడా సరుకులేదనీ, జవాబిచ్చాడు.

సంస్థానంలో ప్రధాన రాజకీయసంస్థలైన ఆంధ్రమహాసభ, ఇత్తెహాదుల్ ముసల్మీన్, కమ్యూనిస్టు ప్రతినిధులతో గూడిన ఐక్య ఆహారకమిటీని గుర్తించకుండా, అది చేసిన సూచనలను నిరాకరిస్తున్నాడు. కమిటీ కార్యదర్శి కొందరు వాలంటీర్ల సహాయంతో నేల్సు సొసైటీవద్ద ప్రజలకు తోడ్పడుతూంటే ఆయనకు వ్యతిరేకంగా ప్రచారం ప్రారంభించాడు. సహాయ కార్యదర్శిని బెదరించాడు. గ్రామంలో బియ్యం దొరకని రోజున ఆహార కమిటీ కార్యదర్శి ఒక షాహుకారును ఒప్పించి, కంట్రోలు ధర ప్రకారం సరుకు అమ్మబడేటట్లు యేర్పాటుచేస్తే, అతనివద్దనున్న బియ్యం బస్తాలను యితరులకిప్పించాడు. తాలూకా అంతటకీ బాధ్యతగల ప్రభుత్వాధికారి యీ విధంగా ప్రవర్తించడం గర్హ్యణీయమైన విషయం. ఆహారకమిటీ సభ్యులు ప్రజల ఐక్యతతో దొంగమార్కెట్టును బట్టబయ లొనర్చి, తహసిల్దారు సరియైన మార్గంలో నడిచేటట్లుచూడాలి.

రాళ్ళవర్షంవల్ల 50 గ్రామాలకు నష్టం

భువనగిరితాలూకాలో దాదాపు 50 గ్రామాలలో యీ నెల 17, 18, 19 తేదీలయందు రాళ్లవర్షం(వడగళ్లవాన)కురియుటవల్ల, కోతకు వచ్చిన వరిచేలు పూర్తిగా నాశనమయాయి. ఒక్క భువనగిరిలోనే 16 వేల బస్తాలవరి పంట నష్టమైంది. అన్నిగ్రామాలలోను వందలాది గొర్రెలు, మేకలు రాళ్లదెబ్బకు చనిపోయాయి. చింతచెట్లు, మామిడిచెట్లు మీద ఉన్నకాయ పూర్తిగా రాలిపోయింది. అరటితోటలు, తమలపాకులతోటలు నేలమట్టమయాయి. వందలకొద్దీ రైతులు ధాన్యం రాలిపోయిన గడ్డికట్టలను బజానపెట్టుకొని, ప్రభుత్వోద్యోగులవద్దకు వెళ్తున్నారు. తమయిండ్లలో ఒక్కగింజైనాలేక, పంట కొరకు గంపెడాశతో యెదురు చూచే రైతుకుటుంబాలు ఆశాభంగంతో కృంగిపోతున్నాయి. ఇట్టితరుణంలో ప్రభుత్వం వెంటనే నష్టపడిన రైతులకు తకావీ అప్పులు, విత్తనాలు, పంటలు పండేవరకు కొంత ధాన్యం, యిచ్చి సహాయపడాలి. జాగీర్దారులుకూడా తమ రైతులకు యిలాంటి సదుపాయాలే కలిగించడం అవసరం.

రాయలసీమలో దొంగమార్కెట్లు

అనంతపురంజిల్లా ఉరవకొండసబ్‌తాలూకాలో యీ సంవత్సరం కూడా కరువు వ్యాపించే సూచనలున్నాయి. పండిన కొద్ది పంటలో చాలా భాగం షాహుకార్లచేతులలోపడింది. దొంగమార్కెట్లు విరివిగా కొనసాగుతున్నాయి. కంట్రోల్ ధరలకుమించి సరుకు రహస్యంగా అమ్మబడుతోంది.

ఉరవకొండ టవున్‌లో కోఆపరేటివ్ స్టోర్సు ద్వారా రేషనింగు అమలు జరుగుతోంది. కాని, స్టోర్సుకు రెగ్యులర్‌గా సరుకులభిస్తేనే గాని రేషనింగ్ స్కీము జయప్రదంకాదు. ప్రభుత్వం దొంగమార్కెట్లను నిర్మూలిస్తేనే ఇదిసాధ్యమవుతుంది కాని, స్థానికాధికారులు ఈ యదార్థాన్ని గుర్తించినట్లు కనబడదు.

ఫిబ్రవరి 19 వ తేదీని ఒకసాహుకారు ఒకరికి 12 బస్తాల జొన్నలు అమ్మి, చాటుగా ఉరవకొండటవున్ నుండి బళ్ళమీదపంపుతూంటే, రైతుసంఘ కార్యదర్శి, స్థానిక కమ్యూనిస్టులు పట్టుకున్నారు. రూల్సు ప్రకారం, లైసెన్సులేనివారికి 6 మూటలకుమించి యెవరూ అమ్మకూడదు. అందువల్ల, పైషాహుకారు రెండు రసీదులిచ్చాడు. ఇచ్చిన సరుకంతా ఒకనికే అయినా, మరొక వ్యక్తిని అడ్డంపెట్టుకున్నాడు. రెండు రసీదులలోను కొన్నవారిసంతకం ఒకటే. ఈ విషయాన్ని గురించి 20 వ తేదీని స్థానిక వర్కర్లు సబ్ మేజస్ట్రేటు వద్దకు వెళ్ళిచెప్పితే ఆయన షాహుకారుకు క్రిందటి దినమే లైసెన్సు యిచ్చినట్లు తెలియజేశాడు.

షాహుకార్ల దొంగవ్యాపారాన్ని అణచడంలో అధికార్లు యీ విధంగా ఉపేక్ష వహించడంవల్ల, ఎక్కడా కంట్రోలు రేట్లకు సరుకు దొరకడంలేదు. పై ఘటన జరిగిన మరునాడే కంట్రోలు రేటుకంటె 7 రూపాయలు అధికంగా జొన్నలు దొంగమార్కెట్లో అమ్మబడ్డాయి.

మార్చి 1 వ తేదీని ఒకరు 10 మూటల కొర్రలు మరో గ్రామానికి రహస్యంగా అమ్మి, రాత్రిపూట పంపుతూండగా వాలంటీర్లు పట్టుకొని, వెంటనే మేజస్ట్రీటుకు వప్పగించారు. అప్పుడాయన తన గుమాస్తాను పంపి, గ్రామరెడ్డికి (మునసబు) స్వాధీనం చేయమని చెప్పినాడు.

మద్రాసు ప్రభుత్వం తరుగు ప్రాంతాలలో రేషనింగ్ స్కీము ప్రకారం ప్రజలకు సరుకు సప్లయి చేస్తూన్నప్పటికీ, రేషన్ డిపోలకు రెగ్యులర్‌గా స్టాకు సప్లయికావాలంటే దొంగమార్కెట్లను నిర్మూలించాలి. ఉరవకొండ మేజస్ట్రేటు మాదిరిగా ఉపేక్షాభావం వహిస్తే, రేషనింగ్‌స్కీము అంతా దెబ్బతింటుంది. వర్తకుల కిచ్చే లైసెన్సులు దుర్వినియోగం కాకుండా చూడాలి. స్థానికప్రజాప్రతినిధులతో గూడిన ఆహారకమిటీలను గుర్తించి, వాటి సహకారం తీసుకోవాలి. రేషన్ షాపులలో ఒక్కొక్కవ్యక్తికి ఎంత సరుకు యివ్వబడుతుందో, లైసెన్సుపొందిన వర్తకులుకూడా అంతే సరుకు ఇచ్చేలాగ రూల్సునుమార్చాలి.

తెనాలిపట్టణ ఆహారకమిటీ సూచనలు

ప్రస్తుత యుద్ధపరిస్థితులలో అధికధరలు, తక్కువ సప్లయిమొదలైన ప్రజాఇబ్బందులను నివారించ కృషిచేయుటకు క్రిందటి సెప్టెంబరు మాసములో అన్నివర్గములతో కూడిన పట్టణహారకమిటీ ఏర్పరచబడింది. పట్టణంలోని 19 వార్డులలో 13 వార్డుకమిటీలు ఏర్పరచబడినవి. ఫిబ్రవరి 19 తేదీని పట్టణకమిటీ సమావేశమై ఈ క్రింది నిర్ణయాలు చేసింది.

(1) ఇటీవల పట్టణంలో అమలు పరచిన కట్టెలరేషనింగులో ఇంటిని బట్టిగాక ఇంటిలోని జనసంఖ్యనుబట్టి ప్రత్యేక రేషన్‌కార్డు ఇవ్వాలి. పగలగొట్టిన పేడుకుకూడా ధరలు నిర్ణయించాలి ప్రమాణీకులు, కూలీలు వగైరాలకు కార్డులేకుండానే ఒకమణుగుకు మించకుండా కట్టెలుఇవ్వాలి. రజకులు, హోటల్ యజమానులు వగైరాలకు ప్రత్యేక రేషన్ ఇవ్వాలి: అని తహశీల్‌దారుగారిని కోరడమైనది.

(2) అన్నివార్డులకు (ఇదివరలో ఇచ్చిన విగాక) పర్మినెంటు కిరోసిన్‌రేషన్‌కార్డు ఇవ్వాలి. వచ్చేపరీక్షల సమయాన ప్రతి విద్యార్థికి ఒకకాయ కిరోసిన్ సప్లయిచేయాలని డిప్యూటీ కలెక్టరును కోరడమైనది.

(3) ప్రజా అవసరాలకు సంబంధించిన మెమొరాండం తయారుచేసి డిప్యూటీ కలెక్టరుకు అందజేయుటకు ఒక కమిటీని ఏర్పరచడమైనది. పట్టణంలోని ప్రజలంతా కమిటీ కార్యక్రమంతో సహకారంచేయాలని కోరుచున్నాను.

(సం) గద్దం చినపీరయ్య,
కార్యదర్శి

జోహారులు

మేడికొండూరి వెంకటేశ్వరరావుగారిది చింతలపూడి. (ప. గో.) సంపన్నకుటుంబంలో పుట్టినా చిన్నతనంనుండీ స్వయంగా వ్యవసాయం చేస్తున్నందువల్ల రైతులూ, కూలీలుపడే అవస్థలు గుర్తించారు. కూలీ రైతుల హక్కులకొరకై పోరాడే రైతు సంఘంలో జేరాడు. ఏ వుద్యమమూ లేని చింతలపూడి తాలూకాలో రైతువుద్యమాన్ని ప్రారంభించి, చింతలపూడి తాలూకా రైతు సంఘాన్ని స్థాపించుటకు విశేషమైన కృషి జేశాడు. 1943 లో పార్టీలో జేరాడు. వ్యవసాయ పనులలో ఉండగానే సర్పదష్టుడై వ్యాధితో బాధపడుతూకూడా రైతుసంఘ కృషిని గావిస్తూ వచ్చాడు. చివరకు ఆ వ్యాధితోనే 22-3-44 ఉదయం మరణించాడు. కామ్రేడ్ కివే మా జోహారులు.

స్వయంనిర్ణయహక్కు— మన జాతీయవాంఛకు పునాది

(1 వ పేజీ తరువాయి) తిరిగి ప్రత్యక్షమౌతాయి. బలహీనజాతుల్ని అణచిపెట్టియుంచడం, తత్ఫలితంగా ఘర్షణలు - పోరాటాలు, బానిసత్వం-యివన్నీ తప్పకవస్తాయి.

వివిధజాతుల ప్రజలకు స్వయంనిర్ణయ హక్కు యివ్వకుండా, దేశాన్నిమాత్రం ఒకటిగా ఉంచదలచుకోవడం నిజమైన ప్రజాస్వామ్యపద్ధతికాదు. సంపూర్ణ స్వాతంత్ర్యంకొరకు పోరాడే దేశభక్తుని లక్షణంకాదు. దేశానికి స్వరాజ్యం కావాలని కోరే యే భారతీయుడూ వివిధజాతుల ప్రజలకు ప్రత్యేక పరిపాలనా హక్కును నిరాకరింపజాలడు. ముస్లిం ప్రజలు పాకిస్థాన్ తీర్మానంద్వారా కోరుతూన్న హక్కుకూడా యిదే.

ఈ హక్కు లాహోరు కాంగ్రెసు (1929) లో ఆమోదించబడిన సంపూర్ణ స్వాతంత్ర్య తీర్మానానికి యేవిధంగానూ విరుద్ధంకాదు. 1930 నుంచి నేటివరకు, లక్షలాది భారతీయులు ప్రతిసంవత్సరం ఏ స్వాతంత్ర్యహక్కుకై పోరాడుతామని శపథం తీసుకొంటున్నారో, ఆ హక్కులోవున్న సూత్రాలను పాకిస్థాన్ తీర్మానం విస్తృతపరుస్తోంది. ఆ హక్కే మనజాతీయవాంఛకుపునాది; మన ప్రజాస్వామ్యసూత్రాలకు మూలం జాతుల స్వయం నిర్ణయ హక్కును నిరాకరించడమంటే అర్థం, భారతదేశమంతటి యొక్క స్వయం నిర్ణయ హక్కును నిరాకరించడ మన్నమాట.

ప్రత్యేక పరిపాలనాధికారం, విడిపోయే హక్కు, రాజ్యాంగ చట్టంలో గ్యారంటీ చేయబడితే, చక్కని ఐక్యత సమకూరుతుంది. ఈఐక్యతకు పునాదులు - సమానహోదా, ఒకే లక్ష్యంకొరకు అన్నిజాతులు కలిసిపనిచేయాలనే వాంఛ. అట్టి పరిస్థితిలో, ఒకజాతి మరొకజాతిపైఅధికారంచలాయిస్తుందేమోనని భయం ఉండదు. అన్యోన్య సహకారంతో, సోదర భావంతో, ప్రతిజాతీ స్వేచ్ఛగా అభివృద్ధి పొందడాని కవకాశం ఉంటుంది.

సోవియట్ యూనియన్‌లో

సోవియట్ యూనియన్ మనకు నేర్పే పాఠంకూడాయిదే. ఆదేశంలో సోషలిజం స్థాపించబడినప్పటినుంచీ ఒక మనిషి మరొక మనిషిని, ఒక జాతి మరొక జాతిని, పీడించే పద్ధతి నాశనం చేయబడింది. సోవియట్ యూనియన్‌లో భాగాలైన 16 రిపబ్లిక్‌లకు విడిపోయే హక్కుఉంది. కాని నేటివరకు ఆరిపబ్లిక్కులు విడిపోకుండా, ఐక్యతతోను, సోదరభావంతోను, తాము స్థాపించుకొన్న నూతన సమాజాన్ని రక్షించుకొంటున్నాయి. ఈ ఐక్యతకు కారణం ఏమిటి? స్వయం నిర్ణయ హక్కు తప్ప మరొకటికాదు. ఇటీవల సోవియట్‌యూనియన్ గావించిన కొత్త చట్టం ప్రకారం ప్రతిరిపబ్లిక్కుకి ప్రత్యేకంగా సైన్యాన్ని నిర్మించుకొనే హక్కు, విదేశాలతో స్వతంత్రంగా సంబంధ బాంధవ్యాలుంచుకొనే హక్కు, ఉన్నప్పటికీ, సోవియట్ యూనియన్ ముక్కలు ముక్కలుగా చీలిపోయి, విచ్ఛిన్నమయిందా? లేదు. పైగా అన్ని రిపబ్లిక్కులమధ్య సోదరభావం, అన్యోన్యత, మరింత యెక్కువైంది.

ముస్లింలీగ్‌కూడా యిలాంటి ఐక్యత, సోదరభావం, ఉండాలని చెబుతోంది. లీగ్ నాయకత్వంకూడా అన్యోన్య సహకారమే కావాలంటోంది. పాకిస్థాన్ లభిస్తే భారత దేశరక్షణ భగ్నమవుతుందనే వాదనను ఖండిస్తూ జిన్నా యిలా చెప్పాడు:

"కాబట్టి మనం అన్యోన్యభావంతో మెలగుదాం, హిందువులు దక్షిణదేశాన్ని, పశ్చిమదేశాన్ని, రక్షిస్తూంటే, ముస్లింలు పశ్చిమోత్తర సరిహద్దును, తూర్పుదేశ సరిహద్దును కాపాడుతారు. అప్పుడు మనం అంతా కలిసి నిలబడి ఇలా ప్రపంచానికి చాటవచ్చు: ఇండియాజోలికి ఎవరూరావద్దు: భారతీయులకే భారతదేశం!"

(అలిఘర్, 1941 మార్చి 10)

ముస్లింజాతులకు విడిపోయేహక్కు ఉంటే దేశం అంతర్యుద్ధాలమధ్య నాశనమవుతుందని కొందరిభయం. దీనిఅర్థం ఏమిటి? నిర్బంధపరచి దేశాన్ని ఏకఖండంగా ఉంచాలనేగదా! సామ్రాజ్యవాదుల పద్ధతికీ - యీపద్ధతికీ, ఇక భేదం యేముంది? ప్రజాస్వామ్య సిద్ధాంతాలు సర్వతోముఖంగా వ్యాపించాలంటే, ప్రజలందరికీ సమానహోదా, పరస్పర విశ్వాసం, ఉండాలి. అప్పుడే అన్యోన్య సహకారం, సోదరభావం, ఏర్పడుతుంది. సంపూర్ణమైన జాతీయైక్యత అప్పుడే నిర్మించబడుతుంది.

కాంగ్రెసుకు యీహక్కుపట్ల సుముఖభావం

ముస్లింలీగ్‌కోరే ఈహక్కుపట్ల కాంగ్రెసు సుముఖంగానే ఉంది. కాంగ్రెసు క్రమక్రమంగా స్వయంనిర్ణయహక్కువైపు ముందడుగు వేస్తూ వచ్చింది. ఇందుకుకారణం కాంగ్రెసు స్వీకరించిన ప్రజాస్వామ్యసిద్ధాంతాలే. క్రిప్సు రాయబారంవిఫలమయాక, కాంగ్రెసువర్కింగ్ కమిటీ ఒకతీర్మానం గావించింది. అందులో, బలవంతంగా ఏరాష్ట్రాన్ని భారతదేశ సమాఖ్య కట్టిపెట్టియుంచదని స్పష్టంగా తెలియజేశారు. ఈతీర్మానం రెండుసంస్థల్నీ చాలదగ్గరకు తీసుకొచ్చింది.

అయితే, అలహాబాద్‌లో జరిగిన ఎ. ఐ. సి. సి. సమావేశంలో జగత్‌నారాయణలాల్ ప్రతిపాదించిన తీర్మానం ఆమోదించబడింది. (దీని ప్రకారం ఏరాష్ట్రానికీ విడిపోయేహక్కు ఉండదు. సం.) ఈ తీర్మానం అనాలోచితంగా, తొందరపడి, చేసినతీర్మానం. నిష్పక్షపాత దృష్టితో ఆలోచించే ప్రతి కాంగ్రెసువాది యీ విషయాన్ని గుర్తించాడు. కాంగ్రెసు నాయకత్వంకూడాగుర్తించింది. ఢిల్లీ వర్కింగుకమిటీలో ఆమోదించబడిన తీర్మానమే యిప్పటికీ ఆచరణలో ఉన్నట్లు మౌలానా అబ్దుల్‌కలాంఆజాద్, జవహర్‌లాల్‌నెహ్రూలు అధికార హోదాలో లిఖితపూర్వకంగా తెలియజేశారు.

1942 ఆగస్టులో జరిగిన ఎ. ఐ. సి. సి. సమావేశంలో రెసిడ్యుయెరీ అధికారాలన్నీ రాష్ట్రాలకే ఇస్తూ తీర్మానించబడింది. (అంటే, కేంద్ర ప్రభుత్వానికుండే అధికారాలు, రాష్ట్ర ప్రభుత్వాలకుండే అధికారాలు, ఉభయప్రభుత్వాలకు ఉండే అధికారాలు, కాక మిగతా అధికారాలన్నీ సం.) ఈ తీర్మానంవల్ల ముస్లింలీగ్‌కోరే స్వయంనిర్ణయ హక్కుకు కాంగ్రెసు చాలాదగ్గరకు వచ్చిందని అర్థం చేసుకోవచ్చు.

కాబట్టి, పెడమార్గంలో నడిచేకొందరు కాంగ్రెసువాదులు, కోపోద్రిక్తులైన కొందరు ముస్లిం లీగర్లు, చెప్పేవిధంగా కాంగ్రెసు "అఖండహిందుస్థాన్" నినాదాన్ని స్వీకరించిందనడం వట్టి అబద్ధం.

కాంగ్రెసు మరొక అడుగు ముందుకు వేయాలి

ఇంత ముందుకు సాగివచ్చిన కాంగ్రెసు మరొక అడుగు యెందుకు వేయకూడదు? పాకిస్థాన్ తీర్మానంలోని మూలసూత్రాన్ని యెందు కంగీకరించరాదు? ముస్లిం జాతులన్నింటికీ స్వయంనిర్ణయహక్కును యెందుకు గుర్తించకూడదు?

ప్రస్తుత పరిస్థితులలో యిలా చేయకపోవడం జాతీయోద్యమాన్ని బలహీనపరచడం తప్ప మరొకటికాదు. దేశంలో అనైక్యత ఎక్కువ కావడాని కవకాశం యివ్వడంతప్ప మరొకటికాదు. స్వాతంత్ర్య వాంఛను అరికట్టడంతప్ప మరొకటికాదు.

ఇంతేకాదు. రాజకీయ ప్రతిష్టంభన యిలాగే కొనసాగుటకు తోడ్పడడం అన్నమాట. మనతోడి దేశీయులు కరువువల్ల, అంటువ్యాధులవల్ల, లక్షలాదిగాచనిపోతూంటే నిస్సహాయంగా చూస్తూ కూర్చోవడమన్నమాట. నిరంకుశాధికారుల చేతుల్లో పరిపాలనాధికారం ఉంచడమన్నమాట. మన ఆర్థిక నిర్మాణం అంతా తలక్రిందులౌతూంటే, గోళ్లు గిల్లుకుంటూ కాలం వృధాపుచ్చడమన్నమాట. మన సరిహద్దులగుండా జపాన్‌హంతకులు రావడానికిమార్గం సరిచేసిపెట్టడమన్నమాట.

ముస్లింలీగు కర్తవ్యం

ముస్లింలీగుకూడా గత 2 సంవత్సరాల అనుభవంనుండి గుణపాఠం నేర్చుకోవలసియుంది.

పాకిస్థాన్ రీజియన్లలోనే లక్షలాది జనం కరువువల్ల నులనులమాడి చనిపోయారను విషయాన్ని ముస్లింలీగు గుర్తించవలసియుంది. కాంగ్రెసు-లీగులమధ్య ఐక్యతలేకపోవడంవల్ల, కాంగ్రెసు నాయకులు జైళ్ళలో ఉండడంవల్ల, వారి విడుదలకై లీగు నిర్వహించవలసిన కర్తవ్యాన్ని నిర్వహించకపోవడంవల్ల, మనం అంతా నిస్సహాయస్థితిలో ఉన్నామనే విషయం ముస్లింలీగు గుర్తించాలి.

ప్రభుత్వంతోను, కాంగ్రెసుతోను, బేరాలు సాగించడం ముస్లింలీగువంటి జాతీయసంస్థకు తగనిపని. అట్టి పంథావల్ల లభించేది పాకిస్థాన్ కాదు; బానిసత్వం.

కాంగ్రెసును ఒప్పించి, రాజీచేసుకుంటేనే గాని, పాకిస్థాన్ ఆచరణ యోగ్యమయిన నినాదం కాజాలదు. ఈ యదార్థాన్ని ముస్లింలీగు గ్రహించాలి.

ముగింపు

కాబట్టి, 1929 లో ప్యాసైన సంపూర్ణ స్వాతంత్ర్య తీర్మానంయొక్క ఫలితమే పాకిస్థాన్ నినాదమని మనం స్పష్టంగా తెలుసుకోవాలి. మన సోదర ప్రజలలో నానాటికి వృద్ధిచెందుతూన్న జాతీయ చైతన్యాన్ని కాంగ్రెసు సగర్వంగా స్వీకరించాలి. వారు కోరే న్యాయమైన ప్రజాస్వామ్యహక్కును అంగీకరించాలి. దేశంలో నేడు వ్యాపించియున్న అనైక్యతను పోరాటాలను, ప్రతిష్టంభనను, అంతంచేయడానికి యిదొక్కటే మార్గం. మరొక మార్గంలేదు.

★ గ్రంథసమీక్ష

సోవియట్లదేశం (రెండవ భాగం)

అనువాదం: శశి ● ప్రచురణ: సంస్కృతి గ్రంథమండలి, మద్రాసు

68 పేజీలు; వెల 10 అణాలు

ఈ పుస్తకంలో కళలు - వాఙ్మయము, విప్లవం - అంతర్యుద్ధం, నూతన పేరకములు, సోవియట్, మధ్యఆసియా అనే శీర్షికలకింద సోవియట్లదేశం ఏవిధంగాఅభివృద్ధిగాంచిందో వివరించారు. మానవుని ప్రోత్సహించేశక్తి ధనసంపాదన తప్ప మరొకటి కాదనే వాదనకు యిది చక్కని జవాబిస్తోంది. సోషలిజం వస్తే వ్యక్తిత్వం నాశనమవుతుందనే తప్పుడు ప్రచారానికికూడా యీ పుస్తకం గట్టి చెంపపెట్టు యిచ్చింది.

"కూలికి పనిచేయలేనతను దేశంలోని 2,50,000 సాముదాయిక క్షేత్రాల్లో ఒకదానిని చేరవచ్చు. లేదా, ఉత్పత్తిదారుల సహకార సంస్థలలో ఒకదానిని చేరవచ్చు. లేదా, కావలసిన తెలివితేటలు, నిపుణత, శక్తి, ఉంటే తాను సొంతంగా వస్తూత్పత్తి సాగించి తన వస్తువులను బజారులో అమ్ముకోవచ్చు. ఇష్టమున్నచో, స్వతంత్రుడైన పత్రికావిలేఖరి కావచ్చు. లేదా, గ్రంథకర్తకావచ్చు. లేదా చిత్రలేఖకుడు కావచ్చు; గాయకుడు కావచ్చు.... అతను చేయకూడనిది, చేయలేనిది, ఒక్కటే. అది మరొకనిని కూలికి కుదుర్చుకొని, ఆతని నుండి శ్రమశక్తిని ఊడ్చి, అందునుండి లాభం సంపాదించలేకపోవడం. ఈవిధంగా సమిష్టి జీవనాన్ని గడిపే సంఘం వ్యక్తిగత స్వాతంత్ర్యాన్ని కనువైన పోడిలకుకూడా కావలసినన్ని అవకాశాల్నిస్తూంది."

సోవియట్ మధ్య ఆసియాలో ఉజ్బేక్‌స్థాన్, తర్కొమేనియన్ యూనియన్, తాజీకిస్థాన్, కిర్‌ఘీజ్ యూనియన్ అనే రిపబ్లిక్కులు నాలుగూ మనదేశానికి సరిహద్దులోనే హిమాలయపర్వతాలకు అనుకొని ఉన్నాయి. ఇక్కడ సోవియట్ ప్రభుత్వం స్థాపించబడ్డాక మానవజీవితం యెలా సర్వతోముఖమైన అభివృద్ధి గాంచినదీ యీ పుస్తకంలో తెలియజేశారు.

మొత్తంమీద, సోవియట్ ప్రజాస్వామ్యమే నిసలైన ప్రజాస్వామ్యమని యీ పుస్తకం రుజువుచేస్తూంది.

Intervention అనే శబ్దానికి 'జోక్యం' అనీ, Hands off China కు 'చైనాపై చేతులు తీయుము' అనీ, Piece work అనుటకు 'తుంపుపని' అనీ, మక్కికి మక్కిగా తర్జుమా చేయబడింది. కాని; మొత్తంమీద భాష సరళంగానే నడిచింది.

Printed and Published by Katragadda Rajagopala Rao at Prajaskti Press, Governorpet - Bezwada.

END OF ISSUE